SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ప్రతి వొక్కరు మంచివి!
విక్కీ
బార్లీ బిస్కట్లు

ఆంధ్రపత్రిక

Regd No H 506 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO సంపుటం 52, సంచిక 107

విజయవాడ, శనివారం 17-7-1965 THE ANDHRA PATRIKA DAK *** 6 పుటలు 8 పైసలు

అసలు బంగారు రేకుతో కవరింగు చేయబడిన మా
నంది
ఆభరణములు ధరించండి
నంది

రాష్ట్ర ఆర్థికస్థితి అసంతృప్తికరం: ఆదాయాభివృద్ధికి గట్టిగా కృషి చేయాలి'

జిల్లా కలెక్టర్ల సభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి హెచ్చరిక

వాగెస్ల సమ్మెలో రైల్వే అధికారుల నిర్లక్ష్యంపై నిశిత విమర్శ

కేరళ, మద్రాసులకు ఓడలలో బియ్యం పంప నున్నట్లు వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూలై 16

"మన ఆర్థికస్థితి చాలా సంతోషకరంగా లేదు ప్రణాళిక అమలుకు ప్రణాళికా సంఘాన్ని సహాయం అడిగేందుకు, మన ఆర్థిక పరిస్థితిని దక్కించుకోవడానికి ప్రభుత్వానికి రావలసిన అదాయం రాబట్టటానికి మీరు ప్రధానంగా కృషి చేయవలసివుంటుంది" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇవాళ ఉదయం జూబిలీహాలులో జిల్లా కలెక్టర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలియజేశారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ఇలా చెప్పారు "మీ అందరికీ స్వాగతం ఇవ్వటానికి సంతోషిస్తున్నాను మన రాష్ట్రానికి పెద్ద అర్థర్‌గారు, పరిసరాలలో మనం ఎదుర్కొంటున్న అనేక సమస్యల గూర్చి మనకు పాఠములు తెలిపి ఈ సభను ప్రారంభించడం కూడా మనకు సంతోషకరము ఈ మూడు రోజుల కార్యక్రమము హెచ్చుగానే వున్నది ఈ మూడు రోజులు మీతోపాటు నేను వుంటాను మీరు సమస్యల నిర్ణయాలకు వస్తారని అశిస్తున్నాను

"ఇటీవలి వర్షాలు బాగుండక్కర్లేదు లేక వెంకాబాబు వాళ్ళు ఆందోళన పడుతున్నారు కందరకు ఎంతో ఆందోళన కలిగించిన విషయం మీకు తెలుసు అయితే గత రెండు సంవత్సరాలుగా వర్షాలు పడి పరిస్థితి మెరుగుపడడం కొంత సమయం జిల్లాలనుంచి వస్తున్న నివేదిక ఇంకా నాకు రాలేదు పరిస్థితి ప్రమాదకరంగా వున్నదని చెప్పాను దాన్ని ఈ వర్షాలవల్ల ఆందోళన తగ్గి పరిస్థితి కొంత మెరుగు అయింది

"ఆహార సమస్య చాలా ప్రధాన మయినది అందువల్ల దానిని గురించి కొన్ని మాటలు చెపుతాను. తటస్థ రాష్ట్రాలకు పోయి పడటానికి వీడు లక్షల టన్నుల ఆహార ధాన్యాలను మన కేంద్రానికి యిచ్చడానికి ఒప్పుకొన్నాము అయితే గత అక్టోబర్ చివరివరకు 430 వేల టన్నుల బియ్యం వారికి అందవలసివుంది మీరు చప్పగించలేదు ఇంకా ఇవ్వలేదు అని ప్రధాన మంత్రిగాని, కేంద్ర ఆహార మంత్రిగాని చెప్పటం నాకు ఇష్టంలేదు రాష్ట్రంలో మీ అవసరాలకు 70 వేల టన్నుల నిల్వ వున్నది మన రాష్ట్రంలో తక్కిన ప్రాంతాలకు అర్జ 20 వేల టన్నులు మొత్తం కావలసి వుందని కలెక్టర్లతో సంప్రతించిన తరువాత సివిల్ సప్లయిస్ కమిషనర్ అంచనా వేశారు మనకున్న నిల్వ కాక 60 వేల టన్నులు మన అవసరాలకు సేకరించవలసి వుంది మన అవసరాలకు అయిటి అవసరాలకు భంగం లేకుండా ఎక్కడుండాలి మాట రాకుండా మనం సేకరించవలసి వున్నది

"వస్త్ర ధాన్యాలను మన రాష్ట్రంలో 1800 టన్నులు సేకరించుకున్నాము మరో 4,5 వందల టన్నులు సరఫరా రావచ్చు మధ్యప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్ నుంచి కేంద్ర ప్రభుత్వం అయిదేళ్ల వేల టన్నులు వస్త్ర ధాన్యాలను సరఫరా చేస్తానన్నది. గోధుమలసరఫరా అనుకొన్నప్రకారం మనకు రావడంలేదు మనకుకేంద్రంనూటయిచ్చినప్రకారం సరఫరా జరిగేట్టు చూడాలని, ఈ నెల 22న జరిగే సమావేశంలో మన కేంద్ర ఆహార మంత్రి చెప్పగలము పంచదార విషయంలో నెలకు 8వేల టన్నుల నుంచి 11 వేల టన్నుల వరకు సరఫరా పెరిగింది అని మరో అయిదు వందల టన్నులు పెరుగవచ్చు నాలుగువేల టన్నుల నూనెలు డెల్టా జిల్లాల నుంచి వర్తకులు సీలిల్ సప్లైస్ కమిషనర్‌కు చెప్పిన ప్రకారం రాయలసీమలో అందజేస్తారు

"ఆహారధాన్యాల ఎగుమతి విషయంలో రైల్వే వ్యాగన్ల సరఫరా అనుకున్న ప్రకారం జరగడం లేదు అందువల్ల విశాఖ రేవు నుంచి ఒక ఓడద్వారా 6,7 వేల టన్నుల ఆహార ధాన్యాలు పంపాము కేంద్రానికి వాగ్దానం చేసిన బియ్యంలో మిగిలిన 270 వేల టన్నులు అక్టోబర్‌లోగా సరఫరా చేయాలి వ్యాగన్ల కొరత మూలంగానే సరఫరాలో జాప్యం జరుగుతున్నది ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళాము మద్రాసు, కేరళ రాష్ట్రాలకు విశాఖపట్నం కాకినాడ రేవుల నుంచి బియ్యం రవాణా చేసే ప్రతిపాదన గురించి పరిశీలిస్తున్నాము రైలుకు మూడు, నాలుగు నౌకలు అవసరం

రాబోయే మాసాలలో ఈ వ్యాగన్ల సరఫరా మెరుగు కావటానికి తోడు మూడు, నాలుగు నోడలను సరఫరా అయితే ధాన్యం నిదుదలకు తోడ్పడుతుంది ఈ సంగతి కూడా కేంద్ర ఆహార మంత్రికి 22న బెంగుళూరులో తెలుప గలము.

"ఎరువుల సరఫరా విషయం కూడా మన రాష్ట్రానికి చాలా ఆందోళన కలుగజేసింది బాగా కొరతగా వున్నదని కూడా ముఖ్య మంత్రుల సభలో తెలుప బడింది దీనికి చక్కని మార్గం ద్రవ్యం యిబ్బంది వుంది వారు మనకు ఎల్లా సరఫరా చేస్తారో తెలియదు గాని, మన కమనరమైన అరు లక్షల టన్నులు మనకు అందుకోవాలి మన రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తి బాగా దెబ్బతినుండు

"రెవిన్యూ బకాయిల విషయాల్లో రెవిన్యూ బోర్డు ప్రధాన పర్యవేక్షకులు, కలెక్టర్లు చేసిన కృషి నే అభినందిస్తున్నాను వారు యిలాధికంగా కృషిచేయగలరని ఆశిస్తున్నాను ఈ జూలై 1 వ తేదీన వున్న బకాయిలు అయిదువేల కోట్ల రూపాయలు అందులో కొంత కోర్టులో

(మిగతా 6 వ పేజీలో)

వరదల్లో పాముల కాటు: 11 మంది మృతి

దర్భంగా, జూలై 16 బిహార్‌లో కమ్లా—బాలన్, కోసీ నదులు పొంగి గ్రామాలు మునిగిపోయాయి ఇళ్ళ కొట్టుకు పోయాయి పశువులు మరణించాయి, ప్రజలు నిరాశ్రయులైయారు. అయితే ఈ దీనావస్థలో వున్న దర్భంగా జిల్లా ప్రజలను పాముల బాధ కూడా ఎదురైంది

వరదల వివరాలకి పుట్టలలో వున్న పాములు బయటకు కొట్టుకు వచ్చేశాయి ఆ గందరగోళ స్థితిలో లభి కలుపడిన వారిల్లా కాటువేయడంతో 11 మంది మరణించారు

బెరుబారీ సమస్య

కలకత్తా, జూలై 16—బెరుబారీ సమస్యను ఇప్పుడు తిరుగులేదరని కేంద్ర హోమియాంగ మంత్రి శ్రీ అల్వారీలాల్ నందా నిన్న ఇక్కడ చెప్పారు

నిన్న ఉదయం తాను పరిపాలిత ప్రాంతాలలో పర్యటించినప్పుడు, బెరుబారీ ప్రజలు తమ దగ్గరకు రాయబారం పంపిన విషయాన్ని గురించి శ్రీ నందా తెలియజేస్తూ వారి పట్ల తమకు ఎంతో సానుభూతి వున్నదని, అయితే బెరుబారీ సమస్య ప్రస్తుతం సుప్రీం కోర్టు పరిశీలనలో వున్నందువల్ల, దానిని గురించి తానేమీ చెప్పజాలనని అన్నారు



3 వ తేదిన గిద్దలూరులో జరిగిన కర్నూలు జిల్లా రాజకీయ మహాసభలో పాల్గొన్న గొరవనీయు ప్రతినిధులను చూడవచ్చును

గోవా సమస్య: ఢిల్లీలో మైసూర్ మంత్రిచర్చలు

కేంద్రం వెఖరి మారకపోతే బెంగుళూరు ఎ.ఐ.సి.సి. అల్లరిపాలుకాగలదని హెచ్చరిక

న్యూఢిల్లీ, జూలై 16 మైసూరు ఆర్థిక మంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే నేటి ఉదయం ఇక్కడ కేంద్ర రైల్వేశాఖామంత్రి శ్రీ ఎస్ కె పాటిల్‌ను, ఉప్పు గనులశాఖామంత్రి శ్రీ వీలం సంజీవరెడ్డిని కలుసుకొని గోవా సమస్యపై చర్చలు జరిపారు.

శ్రీ హెగ్డే నేటి సాయంకాలం ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రిని కలుసుకొని, గోవా భాషాప్రతిపత్తిపై కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు తీసుకొన్న నిర్ణయం విషయంలో, మైసూరు ప్రభుత్వం అభిప్రాయాలను ఆయనకు తెలియచేస్తారు.

మైసూరు మంత్రివర్గం నిర్ణయాన్ని తెలియజేస్తూ కాంగ్రెస్ అధ్యక్షునికి లేఖ వ్రాయబడిన ఒక లేఖను శ్రీ హెగ్డే, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. సంజీవయ్యకు అందజేశారు. ఈ లేఖను ప్రస్తుతం మద్రాసు రాష్ట్రంలో పర్యటిస్తున్న కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజుకు నేడే పంపుతారు

బెంగుళూరులో ఏ ఐ సి సి సమావేశానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్న పట్టికి, సమావేశానికి అవసరమైన వాతావరణాన్ని సృష్టించడం వారికి కష్టం కాగలదని శ్రీ హెగ్డే శ్రీ సంజీవయ్యకు తెలియజేశారు.

ఆతర్వాత శ్రీ హెగ్డే ఏ ఐ సి సి విశేషరీతో మాట్లాడుట, రాష్ట్రంలోని శాసనసభ్యులలో చెప్పుకుంటే తమ రాజీనామా పత్రాలను అప్పుడే ముఖ్యమంత్రికి అందజేశారని, ఏ ఐ సి సి సమావేశం కనుక బెంగుళూరులో జరిగినట్లయితే పెద్దఎత్తున ప్రదర్శనలు ఊరేగింపుల వుండగలవని ఇవి విషమరూపాన్ని ధరించవచ్చునని, దీనితో సమావేశానికి తగిన వాతావరణం వుండక పోవచ్చునని అన్నారు అందువల్ల ఈ ఉద్రిక్త వాతావరణంలో తగిన నిర్ణయాలు చేయడం కష్టమని ఆయన చెప్పారు

గోవాలో తిరిగి ఎన్నికలు: శ్రీ వి ఆర్ పాటిల్ విమర్శ

హుబ్లాపూర్, జూలై 16 గోవాను మహారాష్ట్రలో విలీనం చేయడానికి అనుగుణంగా గత సార్వత్రిక ఎన్నికలలోనే గోవా ప్రజలు తిరువిచ్చినందువల్ల, గోవా భాషాప్రతిపత్తిపై తిరిగి ఎన్నికలు జరపాలని నిర్ణయించడం, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే కాగలదని హిందూబాబుపాటిల్ మహారాష్ట్రశాసన అధ్యక్షుడు శ్రీ వి ఆర్ పాటిల్ నిన్న ఇక్కడ విమర్శించారు

బొంబాయికి ఇంకా కుంభవృష్టి

రేవులో పని నిలుపుదల: రైళ్ళకు ఆటంకం

బొంబాయి, జూలై 16 బొంబాయిలో పడిన భారీవర్షాల కారణంగా బొంబాయి—పూనా రైలు మార్గం జలమయమయిపోయి రైళ్ళ రాకపోకలకు ఆటంకం ఏర్పడిందనీ, స్థానిక రైళ్ళ రాకపోకలు నిలిచిపోయినవనీ మధ్య మండల రైల్వేశాఖ ప్రకటించింది

బొంబాయి—పూనా రైలుమార్గంలో ఒక కొండచరియ పెద్దగుండ్రాయి ఒకటి రైళ్ళపైనుకు అడ్డంగా పడటంతో రైళ్ళ రాకపోకలు నిలిచిపోయాయి

బొంబాయిపోయే మద్రాసు—బొంబాయి మెయిల్, సహ్యాద్రి ఎక్స్‌ప్రెస్, భోపాల్—బొంబాయి ప్యాసింజరు అనేకట్రైళ్లు నిలిపివేయబడటంతో బొంబాయి సెంట్రల్ టర్మినస్ స్టేషనుకు బాగా ఆలస్యంగా వచ్చాయి ఈ రైళ్ళ రాకపోకలు పరిగా లేనందున ప్రయాణీకులు లక్షలాదులు తొలగించేందుకు రైల్వేశాఖ తాత్కాలికంగా కొన్ని రైళ్ళను నడుపుతున్నారు

పశ్చిమతీరంలో వర్షపాతం వాకట్టుంటికి తుపాను రాగలదనే హెచ్చరికలు చేయటం జరిగింది భారీవర్షాలవలన బొంబాయిరేవులో నౌకలకు సరుకులు ఎక్కించటంలో దింపటంలోనూ యిబ్బంది కలిగింది

రేవులోకి వచ్చేందుకై ఇండిగోజలతో నిండివున్న రెండు నౌకలు, మామూలు సరుకులతో నిండివున్న 15 నౌకలూ కాచుకొని వున్నాయని రేవు అధికారి ఒకరు తెలియజేశారు

ఒక పట్టణం జలమయం

రత్నగిరి, జూలై 16: రత్నగిరి జిల్లాలోని బన్లన్‌పట్టం పట్టణం నదిలో వరదలవలన జలమయమయిపోయింది ఇక్కడికి అందుతున్న వార్తలవలన అనేక గ్రామాలు, వాణిజ్య సంస్థలూ నీటిలో మునిగిపోయాయి

రుక్కును రక్షించబోయి యజమాని ప్రాణత్యాగం

బొంబాయి, జూలై 16—భారీ వర్షాల వలన పరంలో నీటిమట్టమున్న పాయిలు ప్రదేశాలలో చనిపోయిన వారి మృత శరీరాలను బయటకు తీయాలని ప్రయత్నిస్తున్న పోలీసులకు ఒక కుక్కను గాడంగా కౌగిలించుకొని వున్న మానవ శరీరం దొరికింది

ఈ వ్యక్తి మ్యునిసిపల్ జవాను అని అటు తరువాత తెలిసింది తన కుక్క ప్రాణాన్ని రక్షించడానికి అతడు నీళ్లలో దూకగా కుక్కతోబాటు కొట్టుకుపోయాడట

బొంబాయి పశ్చిమ ప్రాంతాల్లో నీళ్లలో కొట్టుకుపోయిన టాంగా గుర్రం కొట్టు పోలీసులు బొరీల్లోపల్ల గాలింపు కొనసాగిస్తున్నారు.

పరిపాలనలో సత్వర నిర్ణయాలు ముఖ్యం

కలెక్టర్ల సమావేశం ప్రారంభిస్తూ గవర్నర్ హితవు. జిల్లాల పాలనపట్ల సంతృప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్ జూలై 16

చేయవలసినంత సకాలంలో చేయటం ఎంతైనా ముఖ్యమనీ, క్లిష్టమైన నిర్ణయాలకు రావలసి వచ్చినప్పుడు జాప్యం చేయటం తగదనీ గవర్నర్ శ్రీ పట్టంతానుపిల్లై నేడు ఇక్కడ జూబిలీహాల్‌లో జిల్లా కలెక్టర్ల సమావేశాన్ని ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు

మనం పాడ్యూడ వ్యవస్థను నిర్మించుకొనడానికి ప్రయత్నిస్తున్నాం మీ కృషి విజయవంతంగా కావడం ఈ లక్ష్యం చేరవేరడానికి చాలామందికూ తోడ్పడుతుంది అని లేదు సమయోచితమైన నిర్ణయాలు నిదానాలు రూపొందించుకొని, వాటిని అమలు చెయ్యటంలో మీరు అందజేసే సహకారం పలువురు వాటికి కావాలి మీరు మీ పాత్రను ప్రయోజనకరంగా నిర్వహించగలిగితేనే మీ అభిప్రాయాలు తులనాత్మకమైనవిగాను, పరిపక్వమైనవిగాను ఉండాలి. మీరు ఇతరుల గౌరవభిమానాలు శ్రద్ధాసక్తులు మూర గొనాలి

జిల్లాలలో నా పర్యటన సందర్భంగా మీలో చాలా మందిని ఇదివరకే కలుసుకొనటం జరిగింది మొత్తం పరిపాలన బాగానే కొనసాగుతున్నదన్న భావం నాకు కలిగింది ఇది చాలా ముఖ్యమైన విషయమని నేను అనుకుంటున్నాను ఎక్కడో పెద్ద పెద్ద పట్టణ ప్రాంతాలలో తప్ప జిల్లాలు నాటి ప్రధానాధికారులు వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించటం పరిపాటి జిల్లా సమస్యల పట్ల కలెక్టరు నైజత కంటికి కనిపించేదికాదు. అయితే కొంతకాలం గడిచిన మీదట దాని ప్రభావం కనిపిస్తుంది

రాయలో పెట్టిచూస్తే రెండు నైపుణ్యాలు సమంగా ఉన్నట్లు కనిపిస్తోంది ప్రభుత్వానికి రావలసిన కప్పులు బాగానే వసూలు అవుతున్నాయి. శాంతి భద్రతలు బాగానే రక్షింపబడుతున్నాయి అభివృద్ధి కృషి క్రమంగా కొనసాగుతోంది విశాఖపట్నం పరిపాలనా వ్యవస్థతో భాగం అయిపోయింది ఆహార ధాన్యాల విషయంలో ఆంధ్రప్రదేశ్ మిగులు రాష్ట్రం అయినప్పటికీ పేద సరఫరాల కార్యక్రమం పట్ల మీరు ప్రత్యేక శ్రద్ధ చూపి ఆహార ధాన్యాల పంపిణీ సక్రమంగా జరిగేట్లు, ఇతర రాష్ట్రాలకు ఏ ఇబ్బంది లేకుండా ధాన్యం రవాణా అయ్యేట్లు చూడవలసి వస్తోంది

పంచాయతీరాజ్ సంస్థల విజయవంతంగా పనిచేస్తున్న విషయం ప్రస్తావించి ఆయా సందర్భాలలో బాధ్యతల్ని బట్టి న్యాయమైన నిర్ణయాలు రావలసిందని కలెక్టర్లకు గవర్నర్ సంపో ఇచ్చారు కలెక్టర్లు ప్రజలతోనూ ప్రజా ప్రతినిధులతోనూ నిరంతరం సంబంధం పెట్టుకోవాలనీ ప్రజల విన్నపాలు ఆలకించేందుకు రోజులో కొన్ని గంటలు ప్రత్యేకించాలనీ, సమాచారంకోసం సచివాలయానికి పోలం కిందికి ఉద్యోగులమీదనే ఆధారపడరాదనీ అన్నారు తగు మర్యాద మన్నన జరిగితే అర్జీదారు తన అర్జీ త్రోసివేయబడినప్పటికీ సంతోషిస్తాడు అయిన తెల్పారు 'కలెక్టరు సమీక్షించుకుటుంబం యజమానిలాంటివాడు జిల్లాలో తీసుకొనవలసిన నిర్ణయాలకై ఇయిటివారు తన కోసం ఎదురు చూడాలి కలెక్టరు తన పథకాల నిర్వహణలో సహచరుల సహకారంమీద ఆధారపడ తప్పదు జిల్లాలో దాదాపు ఏ పని జరుగవలసినదైనా ఒకటికంటే ఎక్కువ శాఖలమీద ఆధారపడక తప్పదు ప్రభుత్వ విధానాలను ఆదేశాలను సామాన్యంగా శిరసా వహించటమో లేక ఎదాయితో కష్టపడి, నిజంగా నిర్మాణాత్మకమైన కృషి చేయటమో మీరు తేల్చుకోవలసి ఉంటుంది కలెక్టరు తాను చేయవలసిన పని యాంత్రికంగా పూర్తి చేయటమంటూ లేదు పరిష్కరించిన ప్రతి పాత సమస్య స్థానే కొత్త సమస్యో కొత్త అవసరమో ఉత్పన్నమవుతాయి '

మారిసర్ ద్వారా వెల్లడయిన అంగారక గ్రహ విశేషాలు

తొలి చిత్రప్రసారం పూర్తి కుజుడిలో జీవకోటి ఉన్నదా లేదా అన్నది ఇంకా సమస్యే

వాషింగ్టన్, జులై 16 అమెరికన్ రోదసీనౌక "మారిసర్ - 4" ప్రసారం చేసిన అంగారక గ్రహం ఫోటోలవల్ల ఆ గ్రహం ఉపరితల స్వరూపం కొంత వరకు తెలిసింది అక్కడి ప్రాణికోటి ఉన్నదా లేదా అనే సమస్యకు సమాధానం లభించలేదు.

'మారిసర్—4' నుంచి ఇంతవరకు అందిన సంకేతాలవల్ల ఈ దిసువ విషయాలు తెలిశాయి —

భూమివలె అంగారకగ్రహం చుట్టూ కాంతివలయాలు, ఆకర్షణ పరిధులేమీ లేవని శాస్త్రవేత్త డాక్టర్ జేమ్స్ వాన్‌ఎలన్ ప్రకటించారు భూమ్యాకర్షణశక్తిలో అంగారకగ్రహాకర్షణశక్తి నెయ్యోవంతు మాత్రమే ఉంటుందని ఆయన అన్నారు

'మారిసర్—4' అంగారకగ్రహాన్ని అధిగమించింది తొలిచిత్రాన్ని ప్రసారం చేయడానికి 8 గంటలకుపైగా పట్టింది

'మారిసర్—4' ప్రయోగం విజయవంతం కాకపోవచ్చునని తొలుత కలిగిన సంశయాందోళనలు తొలగినవి అంగారక గ్రహం 20 చిత్రాలను ఆ రోదసీనౌక ప్రసారం చేయగలదని ప్రయోగనిర్వహణాధికారులు ఆశిస్తున్నారు

అంగారక గ్రహానికి 8 నెలలపాటు ప్రయాణంచేసిన పిమ్మట 'మారిసర్—4' లోని యంత్రపరికరాలు ఆశించినట్లుగా పనిచేయక పోవచ్చునన్న సంశయాలకు ఆస్కారం లేదని ఈ ప్రయోగాన్ని నిర్వహించిన కేంద్ర డైరెక్టరైన డాక్టర్ విలియం పికరింగ్ కొందరు ప్రకటించిన అభిప్రాయాన్ని సృష్టీకరించారు

15 కోట్ల మైళ్ళ దూరంనుంచి 'మారిసర్—4 ప్రసారం చేసిన అంగారకగ్రహం తొలిచిత్రంవల్ల ఆ గ్రహంపై ప్రాణికోటి ఉన్నదా లేదా అనే ప్రశ్నకు సమాధానం లభించలేదు

అయితే ఆ గ్రహం ఉపరితలం స్వరూపం కొంతవరకు శాస్త్రవేత్తలకు తెలిసింది తొలిచిత్రంవల్ల కాని లేక ఈ రోదసీనౌక ప్రసారం చేసే తదితర చిత్రాలవల్ల కాని అంగారకగ్రహంపై ప్రాణికోటి ఉన్నదా లేదా అనే సమస్య తేలదనీ ఆ గ్రహం అంచున పర్వతాలు ఉండవచ్చునని అచిత్రంవల్ల తెలిసిందని ప్రయోగాన్ని నిర్వహించిన శాస్త్రవేత్తలలో ఒకరైన డాక్టర్ ఆర్ బి లెయిటన్ అన్నారు అయితే భవిష్యత్తు నిర్మించే రోదసీనౌకల విషయం ఈ పరిజ్ఞానం ఉపకరించగలదు

ముఖ్యమైన సమస్య అపరిష్కృతంగానే మిగిలినా సరిత్రాత్మకమైన ఈ ప్రయోగ విజయంవల్ల శాస్త్రవేత్తలకు అపరిమిత హర్షం కలిగింది

మొదటి ఫోటోను అత్యంత కష్టసాధ్యమైన ప్రయోగం నుంచి తీయవలసివచ్చింది అయితే మిగిలిన చిత్రాలు మరింత స్పష్టంగా ఉంటాయి

గ్రహానికి అవతలున్న చీకటితో పోలిస్తే దాని ఉపరితలంపై వెలుతురు ఉన్నటే ఈ చిత్రంలో కనిపించింది గ్రహోపరితలం ఎగుడుదిగుడుగా అతిస్వల్పమైన నిమ్నోన్నతాలతో కూడి ఉన్నదనిన ఫోటో తీయడం కష్టసాధ్యమైనది తొలిచిత్రాన్ని గ్రహానికి 15 వేల మైళ్ళ దూరం నుంచి తీయడం జరిగింది కెమెరా లెన్సుల నల్లుదాలువల్ల ఫోటోపై రేఖలు కనిపించాయి

అంగారకగ్రహంలో కాలువలు ఉన్నాయని కొందరు ప్రకటించిన అభిప్రాయాన్ని ప్రస్తావిస్తూ ఫోటోపై కనిపించిన గీతలు ఆ కాలువలు మాత్రం కావని డాక్టర్ లెయిటన్ అన్నారు

ఫోటోలోని మచ్చలను పేర్కొంటూ అవి నిమ్నోన్నతాలు కావచ్చునని అయిన అన్నారు

అంగారకగ్రహంలోని 'ఎలిసియం" ఎడారి ప్రాంతాన్ని ఫోటోతీయాలని ఉద్దేశించారట అప్పుడు ఫోటోలో కనిపిస్తున్నది ప్లెగ్రా" అనే మరో ఎడారిప్రాంతం కావచ్చునని అయిన అన్నారు

డేవిస్ యాత్ర: కామన్స్ సభలో ప్రధాని విల్సన్ సమర్థన

లండన్, జూలై 16 వియత్నాం పరిస్థితులలో తమకు విజయావకాశాలు హెచ్చుగా వున్నవి ఉత్తర వియత్నాంవారు కుట్ర ప్రణాళిక విశ్వాసం పరి అయినదే కాదని ఎదురాంచడానికి శ్రీ హెరాల్డ్ డేవిస్ తీవ్రంగా కృషి చేశారని బ్రిటన్ ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్ నిన్న కామన్స్ సభలో ప్రకటించారు

యుద్ధ రంగంలో దేశ మాపా తుకు విజయం తథ్యమని అంచనా వేయడం మంచిదని జరపవలసిన అవసరం చేస్తున్న విశ్వాసంతో ఉత్తర వియత్నాం వాయకులు స్పందించడంవల్ల వారిలోని శ్రీ డేవిస్‌కు ప్రత్యేకమైన ఎలాంటి మార్పుకు అవకాశం లేదని, ప్రస్తుత వాతావరణంలో ఇది ఏ మాత్రం ఆశ్చర్యకరమైన విషయంకాదని శ్రీ విల్సన్ చెప్పారు

శ్రీ డేవిస్ యాత్ర విశ్వయోజనమైనదని ప్రతిపక్ష సభ్యులు విన్న కామన్స్ సభలో నిశితంగా విమర్శించారు అయితే శ్రీ విల్సన్ మాత్రం ఆ యాత్రను గట్టిగా సమర్థించారు

శ్రీ డేవిస్ హనోయ్‌లో జరిపిన సమావేశాలలో సుదీర్ఘమైన సంతనాలు సాగించారని, డేవిస్ తన వాగ్ధాటితోనూ, పట్టుదలతోనూ చేసిన వాదంలోని అంశాలు ఉత్తర వియత్నాం వాయకులకు తెలియజేయబడుతూనవని ఉండటం ఆశాజెట్టి సంతోషం లేదని ఆయన అన్నారు

వియత్నాం సమస్యకు సంబంధించిన అన్ని వస్తాలు సమావేశమై ఒక ఒప్పందాన్నికి రావడానికి శ్రీ డేవిస్ చేసిన కృషి అల్పమైనదనీ ఆయన చెప్పారు

హనోయ్‌లో బ్రిటన్, తదితర పాశ్చాత్య రాజ్యాల మాటకు విలువ ఏమున్నా లభించాలి అంటే అది ఒక్క డేవిస్ యాత్ర వల్లనే సాధ్యమని అయిన ప్రకటించారు ఈ సమయంలో సభ్యులు ఒకరుపై ఒకరు కేకలు వేసుకోవడం జరిగింది.

(మిగతా 6 వ పేజీలో)

గ్రామోద్యోగులవెఖరిని సహించేది లేదు

రెవెన్యూమంత్రి స్పష్టీకరణ: కఠినచర్యలకు ఆదేశం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జూలై 16

పరిపాలనలో జాప్యం విషయమై శ్రద్ధ తీసుకోవలసిందనీ, ప్రతినెలా చాలా నెమ్మదిగా జరుగుతుందని సామాన్య ప్రజలకు గల అభిప్రాయాన్ని తొలగించవలసిందని కలెక్టర్ల సమావేశంలో అధ్యక్షోపన్యాసం చేస్తూ రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ యన్. రామచంద్రారెడ్డి కోరారు

పాలనలో ప్రజాధనము దుర్వినియోగపరచడం జరగే మిగిలిపోయింది

ఈ చర్యలను "దేశభక్తిరహితమైన చర్యలు"గా వర్ణిస్తూ వాటిని "క్షమించరాని" అని ఆయన అన్నారు ఈ విషయంలో ప్రభుత్వం ఇప్పటికే సమగ్రమైన నిబంధనలు జారీచేసింది

ఈ విషయంలో కఠినచర్యలు గైకొనవలసిందిగా ఆయన కలెక్టర్లను కోరారు

గోవాలో తిరిగి ఎన్నికలు: శ్రీ వి ఆర్ పాటిల్ విమర్శ

హుబ్లాపూర్, జూలై 16 గోవాను మహారాష్ట్రలో విలీనం చేయడానికి అనుగుణంగా

ఆటంబాంబు తయారీకి చైనాకు 'కోబాల్ట్' దొంగరవాణా

జూరిచ్, జూలై 16, అటంబాంబుల నిర్మాణానికి పనికివచ్చే "కోబాల్ట్" అనే ముడి ఖనిజం పశ్చిమ జేశాల నుండి దొంగ చాటుగా చైనాకు విరివిగా చేరవేయబడిందని తెలుస్తున్నది

ఇక్కడ ఒక వ్యాపారస్థుని దివాళా తీసుకు పోవటం వివాదిచేయడం ఒకా విషయం బయటపడింది ఈ దొంగరవాణాలో యిద్దరు స్విట్జర్లాండు వ్యాపారస్థులు ప్రముఖపాత్ర వహించినట్లుకూడా పోలీసులు కనుగొన్నారని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది

ఈ ఖనిజం ఎగుమతి నిరోధించేందుకు పాశ్చాత్యరాజ్యాలు తీవ్రమైన కట్టుదిట్టాలు చేశాయి

ఖనిజం తయారుచేసే యిద్దరు వ్యాపారులూ తండ్రీ కొడుకులనీ, తండ్రి పేరు వాల్టర్ ఒబెర్లీ అనీ, కొడుకుపేరుకూడ వాల్టరే అనీ తెలుస్తున్నది ఈ యిద్దరూ ఫ్రీబర్గనుండి కనబడటంలేదు

ఈ ఖనిజాన్ని పశ్చిమజర్మనీనుండీ, బవేరియా నౌకాశ్రయాలనుండీ కూడా, చైనాకు రవాణా చేసివుంటారని అనుకొంటున్నారు

మంత్రిపదవికి రాజీనామా

రత్నగిరి, జూలై 16: రత్నగిరి జిల్లాలోని బన్లన్‌పట్టం పట్టణంలో వరదలవలన జలమయమయిపోయింది ఇక్కడికి అందుతున్న వార్తలవలన అనేక గ్రామాలు, వాణిజ్య సంస్థలూ నీటిలో మునిగిపోయాయి

ఒక పట్టణం జలమయం

రత్నగిరి, జూలై 16: రత్నగిరి జిల్లాలోని బన్లన్‌పట్టం పట్టణంలో వరదలవలన జలమయమయిపోయింది ఇక్కడికి అందుతున్న వార్తలవలన అనేక గ్రామాలు, వాణిజ్య సంస్థలూ నీటిలో మునిగిపోయాయి

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్

(మార్కెటింగ్ డివిజన్)

150-A, హాంట్ రోడ్ మద్రాసు—2

టెండరు నోటీసు నెం OP TT B of 65

"గోదావరినదిపై నత్త బోటుల మీద అయిల్ టాంక్ ట్రక్కులను అవతల వైపు నేరు వేయుట" పనికిగాను కవర్లపై పనిపేరును వ్రాసి సీలువేయబడిన టెండర్లు ఐపారంగుగ కోరబడుచున్నవి టెండరు ఫారములు ఒక్కొక్క దానికు రు. 5/— వంతున చెల్లించి బ్రాంచి ఆపరేషన్స్ మేనేజర్, ఇండియన్ అయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (మార్కెటింగ్ డివిజన్) 150-A హాంట్ రోడ్ మద్రాసు—2 లేక ఫోస్టేషన్ మేనేజర్ ఇండియన్ అయిల్ కార్పొరేషన్, విశాఖపట్నం—1 లేక డిపో మేనేజరు టెండెంట్ ఇండియన్ అయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ విజయవాడ వారివద్ద నుండియు పొందవచ్చును ఈ రుసుము తిరిగి యివ్వబడదు టెండర్లను ఇండియన్ అయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ 150-A హాంట్ రోడ్, మద్రాసువద్ద 28—7—65 తేదీ సా 5-00 గం ల వరకు అందుకొనబడి అటుతర్వాత తెరువబడును టెండరుతోపాటు ధరావతు సొమ్ము రు 250 నగదుగానీ లేక బ్యాంకి డ్రాఫ్టు రూపములో బ్రాంచి మేనేజర్, ఇండియన్ అయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ పదరన్ బ్రాంచి మద్రాసు వారికి చెందునట్లు తీసి జతచేసి పంపవలెను. ఏ టెండరును గాని లేక అన్ని టెండర్లను గాని ఎట్టి కారణములు తెలుపకయే నిరాకరించుటకు బ్రాంచి మేనేజరు వారు పూర్తిగా హక్కు కలిగియున్నారు

బ్రాంచి ఆపరేషన్స్ మేనేజర్

కృష్ణాజిల్లా లోకల్ లైబరి అథారిటీ మచిలీపటణము

టెండరు నోటీసు

1965—66 సంవత్సరమునకు ఈ దిగువ పదహారించిన రబ్బరు స్టాంపులు తయారు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి టెండర్లు ఈ ఆఫీసునకు ది 31-7-1965 (శనివారం) సాయంత్రం 2 గంటల లోపున చేరునట్లు పంపవలెను

క్ర సం	వస్తు వివరము	సంఖ్య
1	On L L A Only	21
2	Despatched	21
3	For Reference only	21
4	Designation	24
5	Back Number	22
6	Date Stamps	22
7	Stamps with name of the Library	21

డిపాజిటు రు 40/—

టెండరు ఫారములు, టెండరు షరతులు స్పెసిఫికేషన్లు అప్ ఆర్టికల్సు మొదలగు వివరములు ఈ ఆఫీసునందు పని వేళలలో పొందవచ్చును

దాఖలు కాబడిన టెండర్లు 31-7-65 సాయంత్రం 3 గంటల కుపోజరైన టెండరు దార్ల సమక్షమున తెరువబడును టెండరు డిపాజిట్టు చెల్లించని టెండర్లు అంగీకరించబడవు

షరా : డిపాజిట్టు సొమ్ము కృష్ణా జిల్లా లోని ఏ గవర్నమెంటు ట్రెజరీలోనైన ఈ దిగువ పెద్దపట్టు జమకట్టి పదరు చలానాను టెండరు ఫారంతో కలిపి పంపవలెను

HEAD OF ACCOUNTS Deposits of Local Funds Other Miscellaneous Funds Library Fund

సెక్రటరి

అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలు

సంగం' 'హమారాఘర్'ల ఎన్నిక

న్యూఢిల్లీ జూలై 15 : కాన్ఫ్రాన్సిస్కో లోనూ, మన్హీమ్ (జర్మనీ) గిజన్ (స్పెయిన్ లోనూ జరిగే అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో భారతదేశం పాల్గొంటుంది

అక్టోబరు 20 నుండి 30 వ తేదీవరకు కాన్ఫ్రాన్సిస్కోలో జరగనున్న చలనచిత్రోత్సవంలో శ్రీ రాజపూర్ నిర్మించిన 'సంగం' హిందీ చిత్రం అధికారికంగా భారతదేశం తరపున ప్రదర్శిస్తారు

శావలయును

వాలకు గుండీలకు స్టేషనరీ సామానులకు ఏజంట్లు కావలెను కాంటాక్టు వ్రాయండి

India Button Company
Bara Bazar Calcutta 7

శావలెను

మంచి జీతములతో టెలిఫోన్ ఆపరేటర్లు గను టెలిగ్రఫిస్టులుగను, సిగ్నలర్లుగను వైర్‌లెస్ ఆపరేటర్లుగను పనిచేయుటకు శిక్షణ వ్యవబడును ఉద్యోగములకు టెలిగ్రాఫ్ టెలిఫోన్ రైల్వే శాఖలో చక్కని అవకాశము లున్నవి పూర్తి వివరములకు విద్యార్హతలు తెలుపుమా 25 పైసలు పంపండి.

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెలిటెక్నిజ్ (Regd by Govt) ఇన్నిసుపేట రాజమండ్రి—2

విసిప్ అజరయ్యా, హైస్కూల్ ఫార్ గర్ల్స్ - విజయవాడ

ఈ క్రింది ఉద్యోగములకు దరకాస్తులు కోరబడుచున్నవి 1 ఎనిమిది, తొమ్మిది తరగతులకు బోధించుటకు అర్హతలుగల తెలుగు ఎండిట్—స్కూల్ 2 అర్హతలుగల సంగీత ఉపాధ్యాయిని జీతము ప్రభుత్వ రేట ప్రకారము దరకాస్తు లను వెంటనే కరస్పాండెంటు వారికి పంపుచు ఒక కాపీని డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కృష్ణా మచిలీపట్నంవారికి పంపవలెను

సెక్రటరి కరస్పాండెంట్

అద్దెకు యివ్వబడును

సికింద్రాబాద్ (ఆం ప్ర) లోని సినిమా హాలు—మహబూబ్ ఎదిగా కొత్తగా నిర్మించబడినది—మంచి రాబడి—దీని జాబితాచేయబడ్డది అద్దెకు యివ్వబడును Weekly Hire Basis) అపూర్వ అవకాశం—ఆర్థిక సామర్థ్యము గలవారు మాత్రము

LSP సెంటర్ జన్,
68 కింగ్స్‌వే సికింద్రాబాద్
(ఆం ప్ర) వారికి దరఖాస్తు చేయవలెను

కృష్ణాజిల్లా లోకల్ లైబరి అథారిటీ మచిలీపట్టణము

టెండరు నోటీసు

1965—66 సంవత్సరమునకు ఈ దిగువ మదహారించిన ఫర్నీచర్ మరియు ఆఫీసు ఎక్విప్‌మెంటు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి టెండర్లు ఈ ఆఫీసునకు ది 31—7—1965 (శనివారం) సాయంత్రం 2 గంటల లోపున చేరునట్లు పంపబడవలెను

	కావలసిన వస్తువులు	సంఖ్య
1	స్టీలు కుర్చీలు Cromoliteco	50
2	ఆసుడు బల్లలు (టేకుకలప)	65
3	రీడింగు టేబుల్సు (—డిటో—)	30
4	ఆఫీసు టేబుల్సు (—డిటో—)	6
5	కుర్చీలు (టేకులు కలవి)	6
6	పుస్తకముల రాక్సు (టేకుకలప)	60
7	ఆలారం గడియారములు	30
8	అడ్జస్టుయిబుల్ మెంటు బోర్డులు (టేకుకలప)	200
9	స్టైలు బోర్డులు (—డిటో—)	5
10	గేట్ రిజిష్టరుస్టూల్సు (—డిటో—)	3
11	కావడి పెట్టెలు (—డిటో—)	8
12	'గాడ్రెజ్ తాళములు (సవతాళ్)	100
13	స్టాంపు పాడ్సు (కోర్సు కంపెనీ)	34
14	ఇలస్టేన్ (విప్పుపైజ్) (గాడ్రెజ్ కంపెనీ)	1
15	రైటింగు టేబుల్సు— (ట్యూబులర్ మోడల్ గాడ్రెజ్ కంపెనీ)	1
16	చేతులుకల స్టీలు కుర్చీలు (ch 6 మోడల్—గాడ్రెజ్)	2
17	డిస్ప్లే బోర్డులు	6
18	గ్లాసు బీరువాలు	4

డిపాజిట్టు మొత్తము రు 1000/—

టెండరు ఫారములు టెండరు షరతులు స్పెసిఫికేషను అప్ ఆర్టికల్సు మొదలగునవి ఈ ఆఫీసునందు పని వేళలలో పొందవచ్చును

దాఖలు కాబడిన టెండర్లు 31—7—65 సాయంత్రం 3 గంటలకు హాజరైన టెండరు దార్ల సమక్షమున తెరువబడును టెండరు డిపాజిట్టు చెల్లించని టెండర్లు అంగీకరించబడవు

షరా డిపాజిట్టు సొమ్ము కృష్ణా జిల్లా లోని ఏ గవర్నమెంటు ట్రెజరీలోనైనా ఈ దిగువ పెద్దపట్టు జమకట్టి పదరు చలానాను టెండరు ఫారముతో కలిపి పంపవలెను

HEAD OF ACCOUNT 'Deposits of Local Funds Other Miscellaneous Funds Library Fund

సెక్రటరి



ఈ నెల 11 వ తేదీన బొలారం రాష్ట్రపతి నిలయంలో ఆంధ్రప్రదేశ్ పారిజన్ కళాసంఘం ప్రదర్శించిన ప్రతినిధివర్గము శ్రీ వేముల కూర్మయ్య శ్రీ ఊటుకూరి నరసింహారావు శ్రీమతి అల్లాడ అన్నపూర్ణ వగైరాలను చిత్రంలో చూడవచ్చును

ఆధునిక వ్యవసాయం :

దోమలు, ఈగలు, జోరీగలు

(13 వ తేదీ వెంచికి తరువాయి)

డిస్టైరా జాతిలో బహుచిన్న కీటకాలను మనం గమనించవచ్చును డిస్టైరా కీటకాలలో ఒక జత రెక్కలు మాత్రమే వుంటవి ఇవి ముందరి జత ఈ రెక్కలు పైమైపొస్టైరాలోపలే బహు మన్నితంగా ఉలిపిరిపొరవలే వుంటవి రెండవజత రెక్కలకు బదులు వాటిస్థానే చిన్న కాడలవంటి అవయవాలు వేరొకవైపునా ఒక్కొక్కటి మొదటి జత రెక్కల వెనుగాల వుంటవి వీటిని హాల్టియర్ అంటారు ఈ హాల్టియర్లు రెండవజత రెక్కల పరిణామాలని శాస్త్రజ్ఞుల అభిప్రాయం తమకుండే ఒక్కజత రెక్కలతోటే ఎగిరి అనుచూడగాని భూమిమీదగాని ప్రాలేట్పడుట తూలిపోకుండా వాటి స్థిరత్వకు ఈ హాల్టియర్లు ఉపయోగపడుతవని వారి అభిప్రాయం హటాత్తుగా మనం దూరంనించి చూసినప్పుడు డిస్టైరా కీటకాలు పిలాలలో చాలావరూ తేనెటగలవలే అగుపడుతవి అయితే వాటిని దగ్గరలోనుంచి పరీక్షించినప్పుడు పైమైపొస్టైరాకు రెండు జతల రెక్కలుంటవనీ డిస్టైరాకు మొదటి జత మాత్రమే వుంటుందనీ స్పష్టపడుతుంది డిస్టైరా కీటకాలలో హాల్టియర్లుండవనీ మన గమనించవచ్చును

దోమలు జోరీగలు ఈగలు సామాన్యంగా కృత్రిమపోతున్న ఫలాలలో కానవచ్చే మరియురుగులు డిస్టైరాజాతి కీటకాల కుదాహరణలు రెక్కల అమరికలోకాని వాటి సంఖ్యలోకాని డిస్టైరాజాతి కీటకాలలో ఏమాత్రం మార్పులు కనబడక పైన చెప్పిన హాల్టియర్లు మొదటి జత రెక్కలూ ఎల్లప్పుడూ ఈ జాతి లక్షణంగా మనం పరిగణించవచ్చును అపోరిసేంబెలె దియాలు మాత్రం ఈ జాతి కీటకాలలో అనేక గణులలో అభివృద్ధి చెందివిధ రూపాలలో అమర్చబడి వుంటవి దోమలలో హెమిస్టైరాజాతి పల్లులలోపలే ఇతర జీవాల దేహంలో పాడిచి ద్రవాన రూపేణా ఆహారాన్ని తీసుకోడానికి వీలుగా పొడుగాటి ముక్కువంటి ఆహార సేకరనేంద్రియాలు కలిగి వుండటం, మలేరియా జ్వరానికి పుట్టిల్లయిన మన దేశంలో అందరికీ తెలిసిన విషయమే ఈగలకు ఈవిధమైన ముక్కుల వలే నోటి భాగాలుండక అవి ఒక అడ్డుదిత్తివలే తయారు చేయబడి ద్రవపదార్థాలను రసికను అద్ది తీసుకోవడానికి వీలుగా అమర్చబడి వుంటవి జోరీగలలో పై రెండు విధాలకూ మధ్యస్థంగా వాటి ఆహార సేకరనేంద్రియాలు నిర్మించబడి వుంటవి వీటి నోటి భాగాలు కొంతభాగం రంపపు పళ్ళవలే మొనలు తేలి వుండటంవల్ల ఆహారానికై అవులు గేదెల దేహాలమీద వాలి ఈ రంపపు మొనలతో చమవుల చర్మాన్ని బేధించి గాయపరుస్తవి ఆ గాయాలనుంచి కారే రసికను అద్ది పీల్చడానికి వీలుగా ఆహారసేకరనేంద్రియాలలో కొంతభాగం అడ్డుదు తిత్తివలె కూడా నిర్మించబడి వుంటుంది ఈ మూడు రకాలేకాక డిస్టైరాజాతి కీటకాలలో ఈ మూడింటి మధ్య వుండే వివిధ దశలలోనూ ఈ ఆహారసేకరనేంద్రియాలను చూడవచ్చును

డిస్టైరాజాతి కీటకాలలో కూడా సంపూర్ణ మెటమార్ఫోసిస్‌కల జీవిత చరిత్రను చూడవచ్చును గ్రుడ్లు పొదగగా వచ్చే నులి పురుగులవలే వుండే డిస్టైరా లార్వాలను మాగట్ అంటారు ఈ మాగట్‌లు నీటిలోనూ బురదలోనూ కృళ్ళిపోతున్న కళేబరాలు వలలూ మొదలైన వాటిలోనూ నివసిస్తూ ఆహారాన్ని సేకరిస్తవి తరువాత ప్యూపాదశలో కూడా విశ్రాంతి నిద్ర సమభవించక నీటిలోనూ తదితర స్థావరాలలో ఈదుతూ గాలిని పీలుస్తూ వుంటవి అంటే లేక డిస్టైరా కీటకాలు డిస్టైరా కీటకాలకూ వాటి ప్యూపాదశలో ఆహార మవసరం లేక పోవడంతప్ప మిగతా విషయాలలో వాటి జీవితక్రమాలు మారివుంటవి

డిస్టైరాజాతి కీటకాలలో చాలా కీటకాలు పూవులలోని పుప్పొడిని తినడానికి దాని తేనెను త్రాగడానికి చెట్లమీద ఆధారపడుతూ వుంటవి వీటి దేహ స్వరూపం కూడా హటాత్తుగా చూచినప్పుడు తేనెటీగలను పోలివుండటంచేత పైమైపొస్టైరా కీటకాలనుకోవడంలో ఆశ్చర్యంలేదు అయితే పైమైపొస్టైరాలోని తేనెటీగలకు రెండు జతల రెక్కలుంటే డిస్టైరాకు ఒకజత రెక్కలు ఒక జత హాల్టియర్లూ ఉంటయ్యనేది వీటిని మనం గుర్తించడానికి ఉపయోగపడే లక్షణాలు డిస్టైరా కీటకాలు కూడా పరాగసంర్కానికి దోహదమవుతవనే సంగతి కూడా మనకు దీని వల్ల బోధపడుతుంది మరికొన్ని డిస్టైరా జాతి కీటకాలు పైర్లను నష్టపరిచే కీటకాలుగా మారి మనకు నష్టం కలిగిస్తవి

శ్రీ పి ఆర్ శర్మ

కాలమీద ఆధారజీవులుగా నివసించడంచేత కూడా ఇవి వ్యవసాయానికి దోహదమవుతవి

డిస్టైరా జాతిలో ఇన్ని మంచిగుణా లున్నప్పటికీ మానవుడి దేహారోగ్య రూపేణా ఈజాతిలోని కొన్ని కుటుంబాలకు చెందిన కీటకాలు ప్రత్యక్షంగా గాని పరోక్షంగాగాని హాని కలగనేయటం చేత ఈ జాతికే మానవుడి దృష్టిలో ఒక కళంకం ఏర్పడ్డది. మలేరియా జ్వరము అనోఫెలస్ అనే దోమద్వారా మనకు సంక్రమిస్తుంది క్యూలెక్స్ అనే వేరొక కుటుంబానికి చెందిన దోమవల్ల బోదకాలుకు మానవుడు గురవుతున్నాడు కాలాజార్ అనే మరొక వ్యాధి ఫ్లెబాటోమస్ అనే దోమవల్ల మనకు వస్తుంది ఆఫ్రికా ఖండంలో దీర్ఘనిద్ర వ్యాధి అనేది సెట్సీ ఈగ ద్వారా వస్తుంది ఈ వ్యాధులన్నీ కూడా దోమలు మానవుడిని కుట్టి దేహంలోనించి రక్తాన్ని త్రాగేటప్పుడు దోమల లాలాజలగ్రంథులలో వుండే ఈ వ్యాధుల వివిధ క్రిములూ మన దేహంలోనికి చొచ్చి మనకు సంక్రమిస్తవి

ఇట్టి వ్యాధులు మానవుడికి రాకుండా నివారించాలంటే దోమలను అరికట్టాలని శాస్త్రజ్ఞులు కనిపెట్టడంవల్లనే మలేరియా దోమలూ పైలేరియా (బోదకాలు) దోమలూ మనదేశంలో ప్రభుత్వశాఖల వారు డి డి టి బి హెచ్ సి మొదలైన మందులను మురికి ప్రదేశాలమీద తరితర దోమల మాగట్ లు వుండే చోట్లలోనూ జలదం మనకు విజయమే పారుదల కలిగిన నీటి ప్రదేశాలలో ఈ దోమలు బ్రతకవు గనుక మురికినీరు నిలువ కాకుండా సమాజంలోని ప్రతిమానవుడూ శ్రద్ధవహిస్తే ఈ దోమలవల్ల మనకు కలిగే హానిని తగ్గించి ప్రభుత్వంవారు చేసే పనికి మనం చేయాతనిచ్చిన వారమవుతాము ఇట్టి సంఘశ్రేయస్సుకు ప్రభుత్వంతోబాటు, ప్రతి మానవుడూ తన బాధ్యత నిర్వహించడం మన దేశానికంతో అవసరం

ఈగలు మలిన ప్రదేశాలలో పెరిగి, వాటి మంచి మన ఆహారపదార్థాల మీద వ్రాలడంవల్ల కలరా, మొదలైన వ్యాధులు సంక్రమిస్తవి మలినీర్జన గ్రామపరిసరాలలో వేయడం వల్ల ఈ అనర్థకం వస్తుంది ఇక మన కుపకరించే గొడ్లను హింసించే జోరీగలు కూడా వాటి పరిసరాలలో పేడ పెంటకుప్ప మొదలైన పదార్థాలలో పెరుగుతవని మనం గమనించ వలసిన విషయం డిస్టైరా జాతిలో మానవుడి ఆరోగ్యానికి హానికరమైన కీటకాలన్నీ కూడా, మలిన ప్రదేశాలలో పెరగడంవల్ల సమాజశ్రేయస్సుకై ప్రతి మానవుడూ తన పరిసరాలను శుభ్రముగా ఉంచవలసిన అగత్యం ఎంతైనా వున్నదని మనం గమనించాలి వ్యవసాయ దృష్టిలో, డిస్టైరా జాతిలో హానికరమైన కీటకాలు తక్కువ శాతం కాబేజీలోని నులి పురుగులు మనపు ఉల్లిగడ్డలలో వుండే నులిపురుగులూ మనం ఉదాహరణలుగా చెప్పుకొనవచ్చును మామిడి, నారింజ మొదలైన పలవృక్షాలు పండి కోత కాలం వచ్చేటప్పుడు వాటిని తొలచే బహు చిన్నవైన కీటకాలుకూడా ఈ డిస్టైరా జాతికి చెందినవే

అతిశ్రద్ధత గలిగి ప్రయోగశాలలో మలభంగా ఎదగగలిగే ఈ డిస్టైరా జాతి కీటకాలను శాస్త్ర పరిశోధనలకు విరివిగా వాడటం అలవాటయింది మోర్గన్ బ్రిడ్జెస్ బోయ్డ్ సీ మొదలైన ప్రఖ్యాత జీవశాస్త్రజ్ఞులు ఈ కీటకాల ద్వారా జంతులోకంలో కనబడే మార్పులు ఎట్లా కలుగతయ్యనే ప్రధాన ప్రశ్నను విశదంగా పరిశీలించాలి ఈ రీతిగా డిస్టైరా జాతిలో డ్రాసోఫిలా అనే ఫలాలను తొలిచే కీటకం ప్రపంచ ప్రఖ్యాతిని చెందింది

ఇక చివరిమాట వ్యవసాయంలో కంటే కూడా మానవుడి ఆరోగ్యదృష్ట్యా అతిప్రధానమైనది ఈ డిస్టైరాజాతి ఈ కారణం చేతనే, కీటకజాతులలో పేర్కొనేటప్పుడు డిస్టైరా జాతిని మడుపుకూడదని ఒచయిత అభిప్రాయం ఇదివల్లనే ప్రమత్తం మనం పరిశీలించే విషయాలకు ఆనందర్భంగా వుప్పన్నటికి డిస్టైరా జాతి కీటకాలను గూర్చి కొంచెం విపులంగా చర్చించడమయింది

అఫనిప్టెరా

ఇకముందు డిస్టైరాజాతి కీటకాలవలెనే మనపాయంలో కంటే మానవారోగ్యదృష్టేణా అతిముఖ్యమైన కీటకాలు వీటి రెక్కలు పూర్తిగా అంతరించి ఎలకలు జాతికి చెందిన అంతువుల దేహంపై బాహ్యాధార జీవులుగా నివసిస్తవి వీటికాళ్ళు పొడుగ్గా గెంతడానికి నిర్మించబడివుంటవి ఆహార సేకరనేంద్రియాలు దాత చర్మాన్ని పొడిచి లోపలనుంచి ద్రవపదార్థాలను త్రాగేందుకు వీలుగా నిర్మించబడినవి ఈ కీటకాలు ప్లేగ్ అనే మహామారి వ్యాధిని సంక్రమించేందుకు దోహదమవడంవల్ల చిన్నజాతి అయినప్పటికీ వీటిని గురించి మనం చాలా జాగ్రత్త వహించవలసి వుంది ఇళ్ళలో ఎలుకలను రాసివ్యక జాగ్రత్త పడటం ఎంతైనా ముఖ్యం

(సశేషం)

కోనసీమ మార్కెటింగ్ సొసైటీ వ్యవహారాలు

ప్రత్యేకాధికారికి చార్జీ వప్పగించని స్థితి

(స్వకీయ విలేకరి)

అమలాపురం జూలై 15 శ్రీ కోనసీమ సహకార మార్కెటింగ్ సొసైటీ డైరెక్టర్ల బోర్డును గత నెల 30 వ తేదీ రద్దుచేసి కోపరేటివ్ సబ్‌లిజిస్ట్రారును ప్రత్యేకాధికారిగా వ్యవహరించవలిందిగా ఆదేశిస్తూ సహకార సంఘాల జాయింట్ రిజిస్ట్రార్ (గోదావరి) నిర్ణయం తీసుకోవడంతో ఇక్కడ తీవ్ర సంక్షోభి ఏర్పడింది

జాయింట్ రిజిస్ట్రారు ఆదేశాల ప్రకారం సబ్ రిజిస్ట్రారు శ్రీ ఎన్ బాలకృష్ణ చార్జి తీసుకున్నారు

కొత్తగా డైరెక్టర్ బోర్డును ఎన్నుకొనేందుకు జూలై 5 వ తేదీన ఏర్పాటు చేయడానికి నిర్ణయించిన సర్వసభ్య సమావేశాన్నికూడా జాయింట్ రిజిస్ట్రార్ ఆదేశాలవల్ల రద్దు చేసినట్లు ప్రత్యేకాధికారి ప్రకటించారు అయితే ప్రస్తుత డైరెక్టర్ల బోర్డువారు ప్రత్యేకాధికారికి చార్జీ వప్పగించే దేమీ కుదరలేదు కార్యనిర్వాహకులు రద్దు అభీష్టులు సంఘటితలేదు లోగడ నిర్ణయించిన ప్రకారం జూలై 5 వ తేదీన సమావేశం జరిగింది కొత్తగా డైరెక్టర్ల బోర్డుకు 11 మందిని ఎన్నుకొన్నారు ఇది రిక్విజిషన్ సమావేశమని తెలుస్తోంది సభ్యుల అభ్యర్థనపై లోగడ నిబంధనల ప్రకారం నిర్ణయించిన సమావేశం విషయంలో జాయింట్ రిజిస్ట్రార్ కలుగజేసుకోవచ్చా ? అనే విషయం తేలవలసివున్నట్లు తెలుస్తున్నది

సొసైటీకి సహకారశాఖకు ఈ వివాదం నందర్భంలో ఏర్పడే పరిణామాలను వేచి చూడవలసి వుంది

జూలై 5వ తేదీన ఎస్ కె సి పి బ్యాంకులో జరిగిన సమావేశానికి 1300 మంది సభులలో 450 మంది హాజరయినట్లు తెలుస్తున్నది కొత్త డైరెక్టర్ల బోర్డుకు ఈ దిగువవారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

సర్వశ్రీ ఎన్ సుబ్బరాజు(అధ్యక్షుడు) ఎన్ సుబ్బారావు (కార్యదర్శి) ఎస్ బి పి గాంధి (సంయుక్త కార్యదర్శి) ఆర్ పుల్లంరాజు ఆర్ ఈశ్వరరావు వి కామేశ్వరరావు జి సత్యనారాయణరాజు ఎన్ శ్రీరామమూర్తి కె సత్యనారాయణరాజు బి వి నారాయణరాజు ఎన్ వెంకటేశ్వరరావు (డైరెక్టర్లు)

—— o ——

హైదరాబాద్ జూలై 15—ఆంధ్రప్రదేశ్ భారీ గ్రామోద్యోగ మండలి అధ్యక్షులు శ్రీ ఆగారి భగవంతరావు నిన్నరాత్రి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గౌరవార్థం జూబిలీ హాలులో ఏర్పాటు చేశారు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు అనధికారులు పలువురు ఈ విందుకు హాజరయ్యారు

ఆర్.టి.సి. ఉద్యోగుల నియామకం, వేతనాలు

— వి. బి. రాజు వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ జూలై 15 : సెంట్రల్ ఉద్యోగుల ఎన్నికలో, వారు ప్రాణ పరీక్షలను విజయవంతంగా పూర్తిచేస్తే కొత్త పరీక్షలను రద్దుచేయటానికి ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షులు శ్రీ వి బి రాజు అంగీకరించారు

రోడ్ రవాణా సంస్థ గుమాస్తాల సంఘ ప్రతినిధులు నేడు శ్రీ రాజును కలుసుకున్నారు ఈ ప్రతినిధివర్గంలో సంఘం అధ్యక్షులు శ్రీ వేముల జగన్నాథరావు ప్రధాన కార్యదర్శి శ్రీ జి మద్దిరావు ఉపాధ్యక్షులు శ్రీయుతులు భాస్కరరావు అరిగే వి వి సీతారాము మరి ఉపకార్యదర్శులు శ్రీయుతులు శంకరరావు పి శాయ్యులు ప్రచార కార్యదర్శి శ్రీ కె ఆంజనేయులు ఉన్నారు

అత్యవసరము గా చేయుచున్న జూనియర్ గుమాస్తాల ఉద్యోగాలను కొనసాగించాలనీ ఉద్యోగానికి నియమించబడ్డ గుమాస్తాలను తరచు బదిలీచేసి వారి కుటుంబాలకు దూరమయేలాగు చేయవలదనీ ప్రతినిధులు శ్రీ రాజుకు విజ్ఞప్తిచేశారు ఈ విషయాలను సానుభూతితో పరిశీలించగలమని ఆయన హామీ ఇచ్చారు

వేతన పద్ధతిలో పెంపుదల కావాలన్న సంఘం కోరికను అంగీకరిస్తూ, విక్రాంతి కాలానికి అవరోధం లేకుండా పని కాల్చాలనీ కాలానికి అవరోధం లేకుండా పని కాల్చాలనీ ఉద్యోగులు పెంచి పనిచేయటంతో జీతాలను పెంచాలనీ గుమాస్తాల వర్క్‌షాప్ క్లైన్ ఉద్యోగులు పని మధ్య సమస్యలు ఉండేలాగున చూడాలనీ తాము ఉద్దేశిస్తున్నామనీ శ్రీ రాజు వివరించారు

ఉద్యోగుల వేతనాల స్కేళ్లు వారి సర్వీసుతో పాటుగా ఏర్పాటుచేయగలమనీ, శ్రీ రాజు హామీ ఇచ్చారు

పూర్తి అనుమతి సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని కార్పొరేషన్ అధ్యక్షులు పదేపదే పోర్టల్‌ద్వారా తగినంత ధరలకు ఆహార పదార్థాలను సరఫరా చేయగలమనీ శ్రీ రాజు హామీ ఇచ్చారు పనిచేసే స్థలాలకు చేరువగా గుమాస్తాలలో అధిక సంఖ్యాకులకు గృహవసతి ఏర్పరచాలన్న సంఘం సూచనను వారు అంగీకరించారు

ఢాకా జూలై 15 : ఢాకా కంటోన్‌మెంట్ స్టేషన్‌యార్డ్‌లో రెండు గూడ్సు రైళ్లు ఢీకొన్నందువల్ల ఒకదాని డ్రైవర్ వెంటనే మరణించాడు మరి 5 గురు, ఒక పశువుల కాపరి ఇద్దరు పైనికులుతోసహా గాయపడ్డారు

బొంబాయిలో కుంభవృష్టి

పందలాది పాకలు నేలమట్టం

బొంబాయి జూలై 15 నేడు బొంబాయి భారీగా కురిసిన వర్షాలవల్ల నగరంలోనూ పరిసర ప్రాంతాలలోనూ ఐదు లక్షల మంది ప్రజల జీవితం దెబ్బతిన్నది కొన్ని వందల మంది నిరాశ్రయులైనారు వాహనాల రాకపోకలలో ప్రతిష్టంభన ఏర్పడింది

తెల్లవారు ఝామున ప్రారంభమై ఎడతెరిపి లేకుండా పొయిన వర్షం కురిసింది

అంతర్జాతీయ విమానాశ్రయం ఉన్న శాంతాక్రజ్ ప్రాంతంలో గంటకు 12 సెంటీమీటర్ల చొప్పున రెండు గంటలపాటు వాన కురిసింది తత్ఫలితంగా పెక్కు దేశీయ సర్వీసులు రద్దు కావటమేకాక ఒక బి ఒ ఎ సీ విమానాన్ని కరాచీకి మళ్లించవలసి వచ్చింది

బొంబాయి రేవులోని పని అంతా నిలిపివేయవలసి వచ్చింది ఎత్తైన ప్రాంతాలలో నంద చదరపు మైళ్ల ప్రాంతం బాగా దెబ్బతిన్నది వందలకొంది పాకలు గుడిసెలు కొట్టుకుపోయాయి పెక్కు పాత భవనాలు దెబ్బతిన్నాయి ఒక ఇల్లు కూలి పోగా ఒక స్త్రీ మరణించింది

నగరానికి సుమారు 20 మైళ్ల దూరములో ఉన్న మజాస్పాడీలో పెద్దు భాగం గృహాలు గుడిసెలు కొట్టుకుపోయాయి. ఈ ప్రాంతంలో అరవై వేల మందికి పైగా నివసిస్తున్నారు

మధ్యాహ్న మయ్యేసరికి పల్లపు ప్రాంతాలలో నీటిమట్టం పెరిగిపోవటం ప్రారంభమైనందున నీటిలో చిక్కుకుపోయినవారిని రక్షించటానికి ముఖ్యంగా మ్యాట్లక్షి వెళ్లిన పిల్లల రక్షణకు పోలీసుల సహాయాన్నిభయకంపితులైన ఒక్కడిప్రజలు అడుర్దాతో కోరారు

ఇందుకు ప్రతిగా పోలీసు ప్రధాన కార్యాలయంనుంచి రక్షణదళాలు వెళ్లాయి అన్ని మానవదళంసహాయంతో వందలాదిమందిని మరక్షిత ప్రదేశాలకు చేర్చారు

ఒక వందర్భంలో తమ మ్యాట్లలో ఉండిపోయిన 200 మంది పిల్లలను తాము రక్షించామని పోలీసులు చెప్పారు

మరక్షిత ప్రాంతాలకు చేర్చబడిన వారిలో పెద్దమంది చెట్లమీదా ఎత్తయిన భవనాల మీద ఆంతకుముందు ఉన్నారు

విమానంలో దేశంలోని వివిధ ప్రాంతాలకు ప్రయాణించటానికై బయలుదేరిన వందమందికిపైగా ప్రయాణీకులు విమాన సర్వీసులు రద్దయిన కారణంగా శాంతాక్రజ్ విమానాశ్రయంలో చిక్కుకుపోయారు రద్దయిన విమానాలు కొచ్చిన్ మద్రాసు గోవా, పూనాలకు వెళ్లవలసి ఉంది

—o:o—

చీరెలను ధరించే పద్ధతిపై అమెరికాలో మోజు

న్యూఢిల్లీ, జూలై 15 న్యూయార్క్ ప్రపంచ సంతలోని భారతీయ మంటపంలో చీరెను ఎలా ధరించాలన్న అంశంపై ప్రదర్శిస్తున్న టెలివిజన్ కార్యక్రమం బహుళజనాదరణ పొందినట్లు ఇక్కడకు వార్త వచ్చింది

జూలై నాల్గవ తేదీన మంటపాన్ని సందర్శించిన ప్రేక్షకుల సంఖ్య పదిలక్షలకు దాటిందిటీ బోర్డువారు ఈ నెలంచి భారతీయ మంటపాన్ని సందర్శించే ప్రేక్షకులకు ఉచితంగా తేనీరు యిస్తున్నట్లు తెలిసింది

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు : ఉ॥ 7, మ॥ 1 50 సా॥ 7 రంగంలో వార్తలు ఉ॥8, మ॥ 1 30 సా॥ 6 రా॥ 9]

ఆదివారం జూలై 18

హైదరాబాద్—ఎ (405 4 మీ)

ఉ 6 30 మంగళప్రభాతం 6 45 భక్తి రంజని 6 55 మాక్తి ముక్తావళి 7 15 సంకీర్తనం 7 30 అమరవాణి 7 45 పయోలిన్ 8 15 లలిత సంగీతం 10 00 సరళ మ 12 30 చిత్రజగత్ 1 00 శ్రోతలు కోరినపాటలు 1 40 హిందీ 2 00 ప్రాదేశిక సంగీత్ 2 20 పిల్లలకు 3 00 తరుణ భారతి సా 6 00 స్థానిక ప్రకటనలు 6 05 ప్రాంతీయ వార్తలు 6 15 ప్రస్తుతాంశం 6 20 బి వెలి 7 15 బి వెలి 7 30 వసంత వాణి 8 15 బి వెలి 8 45 కాశ్మీరం 9 45 నాటిక (హిందీ) 10 15 పయోలిన్ 10

పాక్-అమెరికా మధ్య సంబంధాల క్షీణదశ

రావల్పిండి, జూలై 15:

పాకిస్తాన్-అమెరికా సంబంధాలు ఈ మధ్యను అంతంతి మాత్రంగా వుంటున్నాయి పాక్ తృతీయ పంచవర్ష ప్రణాళికకు నిధులు సమకూర్చడానికి ఉద్దేశించిన విదేశ సహాయక బృంద సమావేశం వాయిదా వేయాలని అమెరికా ప్రతిపాదించడం ఉభయ దేశాలమధ్య సంబంధాలు మరింతగా దిగజారిపోయిందనడానికి నిదర్శనంగా అభిజ్ఞ వర్గాలు భావిస్తున్నవి.

విదేశ సహాయక బృంద సమావేశము జూలై 27వ జరుగవలసింది దీనిని రెండు నెలల వాయిదా వేస్తున్నట్లుగా అమెరికా అధ్యక్షుడు జాన్సన్ పాక్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్‌కు ఈ వెలారంభంలో వర్తమానం పంపినప్పుడు, పాక్ వర్గాలలో తీవ్రమైన అసంతృప్తి కానవచ్చింది.

ఈ వాయిదా ప్రతిపాదనవల్ల తన అశ్చర్యాన్ని, విముఖత్వాన్ని పాకిస్తాన్ అప్పుడే ప్రకటన బ్యాంకికి తెలియజేసిందనికూడా అభిజ్ఞవర్గాలు చెబుతున్నవి

పాక్ తృతీయ పంచవర్ష ప్రణాళికలో తొలి పంచవర్షానికి గాను 50 కోట్ల డాలర్ల జోడింపునకు ఈ బృందంవారు హామీ ఇవ్వవలసి ఉంది. ఇందులో సగం మొత్తం అమెరికానుంచి, రావలసి ఉంది ఈ మొత్తాన్ని ఇవ్వడానికి అమెరికా అంగీకరించినా, అందుకు దాని కాంగ్రెసు ఆమోదాన్నికూడా పొందవలసి ఉంది. అమెరికా కాంగ్రెసు ఇంకా ఈ మొత్తాన్ని మంజూరు చేయలేదు కనుక, సహాయక బృందం సమావేశం వాయిదా వేయాలన్న ప్రతిపాదనను అధ్యక్షుడు జాన్సన్ తెలిపారు.

ఈ ప్రతిపాదన వంగతిని పాక్ విదేశాంగ మంత్రి భుట్టో పాక్ పార్లమెంటులో ప్రకటించారు అమెరికా ప్రతిపాదనను పెక్కుమంది సభ్యులు విమర్శిస్తూ ప్రసంగాలు చేశారు పాకిస్తాన్‌లోని అమెరికా స్థావరాలను అడ్డగించి ఉపసంహరింపజేయాలని, యు—2 విమానాల ప్రయాణాన్ని నిషేధించాలని ప్రతిపక్ష నాయకుడు ఒకరు గట్టిగా కూడా వారు అమెరికా ఇప్పటికే తమను చాలా అవమానపరిచిందని, ఇక ఈ అవమానాలను సహించరాదని స్వతంత్ర సభ్యుడు శ్రీ అరిఫ్ ఇక్బాల్ విమర్శించారు

అధికార వర్గాల విమర్శ

పాకిస్తాన్‌కు ఆర్థిక సహాయం సమస్య పరిశీలనకు పెస్టాంబరువరకు అమెరికా వాయిదా వేయడం అన్యాయం, శోచనీయం అని రావల్పిండిలోని పాక్ అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు. అమెరికా చర్యను పాక్ ప్రభుత్వం ఖండించడంలో దేశంలోని అన్ని వర్గాలు అయూబ్‌ఖాన్‌కు అండగా కలవని చెప్పారు

అమెరికా కాంగ్రెసు ఇంకా ఆర్థిక సహాయం బిల్లును ఆమోదించలేదన్న వాదన బలహీనంగా ఉందని, గతంలో కాంగ్రెసు ఆమోదం రాకముందే ఆర్థిక సహాయాలు చేసిన సందర్భాలు కలవనికూడా ఆ అధికారి వివరించాడు ఇప్పుడు అమెరికా చేస్తున్న పని, పాకిస్తాన్‌కు చేస్తున్న ఆర్థిక సహాయానికి రాజకీయ షరతులు పెడుతున్నదనే అర్థమివ్వగలదని, ఇది అంతర్జాతీయ సహాయ మార్గాలకు విరుద్ధమనికూడా చెప్పారు ఈ విధంగా అమెరికా పాకిస్తాన్ పశ్చిమాధికారానికి భంగం కలిగిస్తున్నదనే భావం పాకిస్తాన్ ప్రజలకు కంగారులో ఆశ్చర్యం లేదన్నారు.

చైనా, రష్యాతో సంబంధాలను మెరుగుపరచుకొనడంద్వారా పాకిస్తాన్ ఈ ప్రాంతంలో ఉద్రిక్తతను తగ్గించదల్చినదని గుర్తించు అమెరికనులకు కలగకపోవడాన్ని పాక్ అధికారి వివరించారు. షరతులతో ఆర్థిక సహాయం చేయడంలో వచ్చే చిక్కులు ఇం డోనేషియా, ఆరబ్ రిపబ్లిక్‌ల అనుభవంద్వారా అమెరికా గుర్తించి ఉండవలసినదని, ఆర్థిక సహాయ సూత్రాలను తదనుగుణంగా మార్చుకొని ఉండవలసిందనికూడా అన్నారు

అదీకాక భారత్‌కు అమెరికా ఆర్థిక సహాయం అమెరికా కాంగ్రెసు ఆమోదం పొందకుండానే జరిగిందని, ఆ దృష్ట్యా పాకిస్తాన్‌కు ఇప్పుడు అమెరికా చూపుతున్న పాకు పరిశీలనకు, వాదనకు నిలిచేదే కాదుకూడా ఈ ప్రతినిధి వివరించారు

కేంద్ర మంత్రివర్గ పరిశీలన

న్యూఢిల్లీ, జూలై 15

గోవాపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై మైసూర్ ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసిన "తంతి"పై కేంద్ర మంత్రివర్గం సమావేశం నేడు అందుకున్నది

నేటి సమావేశంలో ఈ "తంతి" ప్రస్తావన, మొత్తంగా దేశ స్థితిగతులను గురించి చర్చిస్తున్నప్పుడు వచ్చింది

ఇందు విషయమై ఎట్టి పరిశీలన జరిగినదో తెలియదు కానీ ఒక అధికార ప్రతినిధి దీని ప్రస్తావన నేటి సమావేశంలో వచ్చినట్లు చెప్పారు

నేటి కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఆహార సమస్యను కూడా సమీక్షించడం జరిగింది

శ్రీ ఉమాపతి

తిరుపతి దేవస్థాన కార్య నిర్వాహకోద్యోగిగానియామకం

హైదరాబాద్, జూలై 15 : తిరుమల, తిరుపతి, దేవస్థానం కార్యనిర్వాహక ఉద్యోగిగా శ్రీ ఉమాపతి, ఐ ఎ ఎస్ను శ్రీ టి పరమేశ్వరరావు స్థానే నియమించడమైనదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ వేళ 'ఆంధ్రపత్రిక' ప్రతినిధికి తెలియజేశారు

దేవస్థానం పరిపాలన ఇంకా కట్టుదిట్టంగా జరపటానికి, యాత్రికులకు సౌకర్యాలను పెంచడానికి, వారు కృషి చేస్తారని ముఖ్యమంత్రి చెప్పారు

న్యూఢిల్లీ, జూలై 15 : కేంద్ర మంత్రివర్గం నేటి సమావేశములో 1965—66 సీజనుకు వత్తి ధరల విధానాన్ని నిర్ణయించినట్లు అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు



చెన్నపురిలోని ఆంధ్ర వాణిజ్యమండలి 37వ వార్షికోత్సవం ఈ నెల 12వ తేదీన కేంద్ర పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ టి ఎన్ సింగ్ అధ్యక్షతన జరిగింది శ్రీ సింగ్, వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ పి బ్రహ్మయ్య మొదలైన వారున్నారు

వివిధ దేశాల న్యాయ శాస్త్రాల పరిశీలన

—గజేంద్రగాడ్కర్ సూచన

న్యూఢిల్లీ, జూలై 14 · పలురకాల ఏరిపాలనా వ్యవస్థలుకల దేశాల న్యాయ శాస్త్రాలను ఒక దానితో మరొకటిపోల్చి పరిశీలించటం అవసరమని, భారత్ సోవియట్ దేశాలవిషయంలో ఇది మరింత ముఖ్యమని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీగజేంద్రగాడ్కర్ అన్నారు

శ్రీ గజేంద్ర గాడ్కర్ యిటీవలే అమెరికా, బ్రిటన్, సోవియట్ యూనియన్ తదితర దేశాలు పర్యటించి వచ్చారు తాము వెళ్లిన ప్రతి దేశంలోనూ ప్రజాస్వామ్య పద్ధతులలో సామ్యవాద సమాజస్థాపనకు భారత దేశం చేస్తున్న కృషివల్ల ఆసక్తి వుండటం చూశామని ఆయన ఒక గోష్ఠిలో ప్రసంగిస్తూ తెలియజేశారు

భారత న్యాయమూర్తుల ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించి తాము పర్యటించిన సోవియట్‌యూనియన్‌లో భారత రాజ్యాంగం గురించి, న్యాయశాస్త్రం అమలు గురించి ఎక్కువ ఆసక్తి కనబడిందనీ, ఆర్థిక, సామాజిక భిన్నద్రిలో భారత న్యాయశాస్త్రం ఏ విధంగా తోడ్పడుతున్నదనే విషయం రష్యాలో పలువురు శ్రద్ధతో గమనిస్తున్నారని ఆయన అన్నారు

పలు దేశాలలో గల రకరకాల న్యాయ శాస్త్రాల పద్ధతులగురించి తమ అభిప్రాయం చెబుతూ ఏ దేశపు న్యాయశాస్త్రమూ ఎంత మంచిదని అనుకొన్నా సంపూర్ణంగా లేదని శ్రీ గజేంద్రగాడ్కర్ అన్నారు అందుచేత వివిధ దేశాల న్యాయశాస్త్రాలను ఒక దానితో ఒకటి పోలుస్తూ పరిశీలించి మంచి పద్ధతులను అవలంబించటం శ్రేయస్కరమని ఆయన అన్నారు

సోవియట్ యూనియన్‌లో పర్యటన జరిపేటప్పుడు సోవియట్ భారత దేశాల న్యాయమూర్తుల పద్దు ఒకటి ఏర్పాటు చేయాలని శ్రీ గజేంద్ర గడ్కర్ మాచించారు ఈ మాచనను సోవియట్ యూనియన్ ప్రధాన న్యాయమూర్తి అంగీకరించారు

భారత రాజ్యాంగంలోపట్టవలిసిన విలువను, ప్రాథమికహక్కులనుఅర్థిస్తూ సామాజికన్యాయాన్ని యితర దేశాలలో వివరించటమే తమ పర్యటన ఉద్దేశమని శ్రీ గజేంద్రగాడ్కర్ అన్నారు.

నేరాలను పరిశీలించి నేరస్థులు యిట్టి నేరాలను చేయకుండా నిరోధించడానికి శాస్త్రీయమైన నిర్ణయాలు నూనెపడానికి యిటీవల సోవియట్ యూనియన్‌లో ఒక సంస్థను ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సంస్థ తయారు చేసిన నివేదికను అంగ్లంలో ప్రచురిస్తే దానిని యితర దేశాలలో కూడ పరిశీలించే అవకాశం వుంటుందని తాము సూచించినట్లు ప్రధాన న్యాయమూర్తి తెలియజేశారు

సోవియట్ యూనియన్‌లో న్యాయవాది, ప్రజా న్యాయస్థానాల కార్యకలాపాల గురించి పరిశీలించటం ముఖ్యం అయితే వాటిపై యిప్పుడు ఎటువంటి అభిప్రాయం వెల్లడించటం కుదరదు సోవియట్ యూనియన్‌లోని న్యాయవాది కార్యాలయానికి చెందిన వివరాలన్ని అంగ్లంలో ప్రచురిస్తే బాగుంటుందని ఆయన సూచించారు

ఆయా దేశాల ప్రధాన న్యాయమూర్తుల అభ్యర్థనపై శ్రీ గజేంద్రగాడ్కర్ లోక్, జెనీవా, అమ్స్టర్‌డాం సందర్శించారు అమెరికాలో వున్నప్పుడు ఆయన యేల్, హార్వర్డ్, పెన్సిల్వేనియా, న్యూయార్క్, కొలంబియా విశ్వవిద్యాలయాలలో ఉపన్యాసాలు యిచ్చారు ఇవి గాక ఆరు న్యాయ వాదుల సంఘాల సమావేశాలలో కూడ ఆయన ప్రసంగించారు "నైబాహుసందేశం — స్వతంత్ర భారతం" అనే విషయంపై ప్రసంగంతో ఆయన తమ ఉపన్యాసాల కార్యక్రమాన్ని సమాప్తం చేశారు.

జెనీవాలో అంతర్జాతీయ న్యాయమూర్తుల సమావేశాలలో శ్రీ గజేంద్రగాడ్కర్ ప్రసంగించారు లోక్‌లోని న్యాయవాద సమ్మేళనం సభ్యులే కూడ ఆయన ఉపన్యసించారు సోవియట్ యూనియన్‌లో తమకు లభించిన ఆదర సత్కారాలకు ఆయన పరమానంద భరితులయ్యారు రష్యాలో ఆయనకు పెక్కు సన్మానాలు చేశారు

శాంతి మహాసభలో చైనా నవ్వులపాలు

హెల్సింకీ, జూలై 15 :

ప్రపంచ శాంతి మహాసభలో జాతీయ విమోచనా దళాల సంఘంవారి నివేదికలో, 'మకావో' ను పోర్చుగీసు కాలనీగా పేర్కొడాన్ని చైనా వ్యతిరేకించడంతో ఒక్కసారిగా ఫీత్కారాలకు, వెక్కిరింపులకు, హేళనలకు అన్నిరకాల అల్లర్లకు గురియైంది.

ముఖ్యంగా పోర్చుగల్ ప్రతినిధులు, పోర్చుగీసు కాలనీలైన "మొజాంబిక్" అంగోలా గినీల ప్రతినిధులు చైనా నిర్ణయం పట్ల తీవ్రంగా ఉద్రిక్తులయ్యారు. చైనా నవ్వుల పాలయింది అని ఏ టి బి విలేకరి శ్రీ వాల్టర్ రాస్తున్నారు

చైనాను నిందితునిగా అవకాశ వాదానికి ప్రతీకలాడే దేశంగా వారు పేర్కొన్నారు

"ఇదే కాబోలు చైనా పోర్చుగీసు సామ్రాజ్య వాదంతో చైనా పెరవుతున్న శాంతియుత సహజీవనం" అని ఒక ప్రతినిధి వెటకారమాడాడు చైనా వారి దృష్టిలో 'మకావో' విషయం ప్రత్యేకమైంది అది పోర్చుగీసుకాలనీగా, మొజాంబిక్, అంగోలా మున్నగు వాటిలో వేరు "మకావో" ఒక అసంబద్ధమైన ఒడంబడికవల్ల యేర్పడిపోయింది అది చైనా ఆంతరంగిక వ్యవహారం. దాని విషయం చైనాయే తేల్చుకుంటుంది అని చైనా ప్రతిపాదించింది

ముఖ్యంగా 'మకావో' సమస్య మొదటిపారి 'కృష్ణేవ్' తీసుకొచ్చాడనీ, అతను లేకపోయినా అతని అనుయాయులు ఈ విషయం చర్చ సాగిస్తున్నారని చైనా అన్నప్పుడు తిరిగి పెద్ద గోల జరిగింది పోర్చుగల్ ప్రతినిధి లేవదీసిన విషయంపై వోటింగు పెట్టబోగా చైనా ప్రతినిధుం గోల చేశారు మైకువద్దకుపోయి వోటింగ్ తీసుకునే అవకాశం లేకుండా అల్లరి చేశారు ఈ విషయం తదుపరి వదిలివేయబడింది

"చైనా వారికి మకావో పోర్చుగీసు కాలనీగానే వుంటే ఏమో లాభాలు వుండవచ్చును గనుక "మకావో" విమోచన దానికి ఇష్టం లేదు అన్నది స్పష్టమే కాని మకావో పోర్చుగీసు కాలనీ కాదు అన్నది తప్పుడు వాదన" అని పోర్చుగల్ ప్రతినిధి ఒకరు వేళాకోళం ఆడారు

"అంతే కాదు అది పోర్చుగల్ కాలనీయే గోవా పోర్చుగల్ కాలనీ అయిన మాట ఎంతవరకూ నిజమో ఇదీ అంతే దానికి భారతదేశం విమోచన కలిగించింది" "చైనా ప్రతిపాదనలో మొజాంబిక్, అంగోలా, గినీల స్వాతంత్ర్య కాంక్షగల ప్రజలకు చాలా ఆగ్రహం వచ్చింది విజానికి పిరంతా, గోవా టమ్లుల అమ్మోనియా తర్వాత మకావోకు విడుదల దొరికి అది సిలాగార్ నియంత్రణానికి మరో పెద్ద దెబ్బ అని ఆశించారు" కాని అదంతా వమ్ము అని ఆ పోర్చుగీసు ప్రతినిధి అన్నారు

ఈ గందరగోళమంతా, అగ్గిన తర్వాత ఒక బ్రిటిషు ప్రతినిధి ఒక భారత ప్రతినిధి ఇలా అడిగారు "హాంగ్‌కాంగ్‌ను మీరెందుకు కాలనీగా చెప్పలేదు ?" అని అడిగారు

దాని కతను నవ్వుతూ "విమోచనకు గురిచేస్తే మన ప్రసంచానికి పల్లమందు యెక్కడ మంచి నమ్మింది" అన్నారు

శాసనసభా సమావేశాలు జూలై 26న ప్రారంభం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 15: ఈ జూలై 26వ తేదీ, ఉదయం పదకొండు గంటలకు, ఆంధ్రప్రదేశ్ 10వ శాసనసభలో సమావేశం ప్రారంభమవుతుందని నేడు గవర్నర్ ప్రకటించారు

అదేరోజున అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సమావేశం ప్రారంభం కాగలదనికూడా గవర్నర్ ప్రకటించారు

కొచ్చిన్‌లో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపన

న్యూఢిల్లీ, జూలై 15 · కొచ్చిన్‌లో నూనెఖర్చు కర్మాగారానికి సమీపంలో 31 కోట్ల 25 లక్షల పెట్టుబడితో ప్రభుత్వ రంగంలో పెద్ద ఎరువుల ఫ్యాక్టరీ నెలకొల్పడానికి కేంద్ర మంత్రివర్గం నేడు నిర్ణయించింది ఈ కర్మాగారంలో యూరియా, అమ్మోనియా ఫాస్ఫేటు ఉత్పత్తి చేస్తారు ఈ కర్మాగారం ఉత్పాదక శక్తి 200,000 టన్నుల అమ్మోనియా

విశాఖపట్నంలో బియ్యం ధరల పెరుగుదల

పౌరుల ఆందోళన

విశాఖపట్నం, జూలై 15 విశాఖపట్నంలో బియ్యం ధరలు విపరీతంగా పెరిగిపోయి వందుకు పౌరులు ఆందోళన చెందుతున్నారని పట్టణ కాంగ్రెస్ సంఘంవారు ముఖ్యమంత్రికి, రాష్ట్ర ఆహారశాఖమంత్రికి తంతిద్వారా తెలియజేశారు ఈ సందర్భంలో సత్వరమే తగుచర్యలు గైకొనవలసిందని బియ్యం సరఫరా వమృద్ధిగా జరిగేటట్లు చూడవలసిందని పట్టణకాంగ్రెసు సంఘం విజ్ఞప్తి చేసింది బియ్యం కంట్రోలు ధరలకు విక్రయించేటట్లు చూడాలని కోరారు అలా జరగని పక్షంలో తీవ్ర పరిస్థితి ఏర్పడగలదని, ఇక్కడ భారీ పరిశ్రమలు వెలకొల్పనున్న తరుణంలో బియ్యానికి క్లిష్ట పరిస్థితి ఏర్పడడం వాంఛనీయం కాదని తెలియజేశారు

ఘనా అధ్యక్షునికి హోచిమిన్ ఆహ్వానం

లండన్, జూలై 15

ఉత్తర వియత్నాం అధ్యక్షుడు హోచిమిన్, ఘనా అధ్యక్షుడు ఎన్‌క్రుమాను హానోయ్‌కి రమ్మని ఆహ్వానించినట్టు నేటి రాత్రి బ్రిటిష్ అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది శ్రీ ఎన్‌క్రుమా రాకకు వీలు లేనిస్థితి ఆయన దూతను అయినా పంపమని కోరినట్టు తెలుస్తున్నది

ఈ మధ్యనే హోచిమిన్ ఘనా అధ్యక్షునికి పంపినలేఖలో ఈ ఆహ్వానం కలదనికూడా బ్రిటిష్ వర్గాలు తెలియజేసినవి

ఘనాకు ఉత్తర వియత్నాంతో దవుత్య సంబంధాలు ఉన్నాయి అయితే ఇంకా రాయబారుల నియామకం జరుగలేదు.

కామన్వెల్తు శాంతిసంఘంలోని పలుగురు సభ్యులలోను ఘనాకూడా ఉంది అయితే ఈ సంఘాన్ని కలుసుకోవడానికి ఉత్తర వియత్నాం, చైనా, రష్యాలు నిరాకరించాయి ఈ సంఘానికి నాయకుడు బ్రిటిష్ ప్రధాని విల్సన్

అయితే ఇప్పుడు ఘనా అధ్యక్షునికి హానోయ్‌నుంచి వచ్చిన ఆహ్వానం వ్యక్తిగతమైనదేకాని, శాంతిసంఘ సభ్యుల హోదాలో కాదన్నది దవుత్యవర్గాలు గుర్తించినవి ఈ

అప్పాన్నాన్ని ఘనా అధ్యక్షుడు ఏ విధముగా స్వీకరించేది ఇంకా తెలియలేదు

ఇక బ్రిటిష్ ప్రధాని హరోల్డ్ విల్సన్ బ్రిటిష్ మంత్రి శ్రీ జేన్ 24 గంటలకింటనే లండన్ వచ్చాడు ఆయన ఇష్టపడితే ఎప్పుడైనా హానోయ్‌కి తిరిగి రావచ్చన్న ఆహ్వానంకూడా వచ్చిందని తెలుస్తున్నది. కాని అర్థరాత్రివేళలో శ్రీ జేన్ ఈ ప్రయాణానికి సిద్ధంగా లేడని బ్రిటిష్ వర్గాలు తెలియజేస్తున్నవి

బర్మా అధ్యక్షుడు

రంగూన్, జూలై 15—బర్మా అధ్యక్షుడు జనరల్ నెవిన్ జూలై 24 వ తేదీన వారం రోజులు సుప్రభావ పర్యటనకుగాను పెకింగ్ వెడుతున్నారు చైనా అధ్యక్షుడు, ప్రధాని ఆయనను చైనా పర్యటనకు ఆహ్వానించారు

కామరాజ్ 63వ జన్మదినం

దేవాలయాలలో పూజలు

మద్రాసు, జూలై 15—కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడు 63 వ జన్మదినోత్సవం తిరువిరాపల్లిలో జరుపుకున్నారు ప్రస్తుతం ఆయన తమిళనాడు జిల్లాలలో పర్యటిస్తున్నారు నగరంలోను రాష్ట్ర వ్యాప్తంగాను ఆయన ఆయురారోగ్యాల నిమిత్తం దేవాలయాల్లో పూజలు జరిగాయి

తిరుచి రైల్వేస్టేషన్‌లో కాంగ్రెసు అధ్యక్షునికి ఘనమైన స్వాగతం యిచ్చారు

63 కారులు పాల్గొన్న పెద్ద ఊరేగింపుతో శ్రీ కామరాజును, చక్కగా అలంకరించిన ద్వారాలగుండా బంగళాకు తీసుకువెళ్లారు, కాంగ్రెసు కార్యకర్తలలో కామరాజ్ జన్మదినోత్సవ సంఘ అధ్యక్షుడు శ్రీ ఆర్ కృష్ణస్వామి రెడ్డియార్ కూడా వున్నారు మంత్రులు శ్రీ వి. రామయ్య, కక్కన్‌లు కూడా నేడు శ్రీ కామరాజును అభినందించిన వారిలో వున్నారు

అనేకమైన దేవళములందు శ్రీ కామరాజుకు ప్రసాదములు, పూలమాలలు అందించారు ఆయన పుట్టిన రోజు కేకును కోసి నిర్ణీతులకు పంచారు శ్రీ కామరాజ్ అటు తర్వాత నాయలూర్ మందిరం, కాతికోట, శ్రీరంగం, తిరువన్నాయ్ కోయిలుకు దైవ దర్శనార్థం వెళ్లారు ఆయనను దేవాలయ మర్యాదలతో ఆహ్వానించారు

మధురై జిల్లా, నగర కాంగ్రెసు కమిటీలు, ఈ 63 వ జన్మదినోత్సవాన్ని సామ్యవాద ప్రజాస్వామిక వారంగా జరుపు నిర్ణయించుకున్నారు ఈ వారమంతా, సభలు నాటకాలు, ప్రార్థనలు మున్నగునవి జరుపుతారు

5 రోజుల తర్వాత మధురైకు శ్రీ కామరాజ్ వచ్చినప్పుడు ఆయన 63 వ పుట్టినరోజు సందర్భంగా 63 వేల రూపాయలు 'పర్సు' బహుమతిగా అందజేయాలని ఈ సంఘం నిర్ణయించుకుంది ఈ 'పర్సు' అందజేసిన రోజున—జూలై 20 వ తేదీనాడు జిల్లా గ్రామ కాంగ్రెసు సంఘంవారు లక్ష రూపాయల బహుమానం అందజేయాలని నిర్ణయించుకున్నారు.

కోయంబత్తూరు జిల్లా కాంగ్రెసు కమిటీ వారు అనుకున్న 2 లక్షల నిధి సమర్పణలో ఒకటిన్నర లక్షల మేరకు సేకరించినట్లు ఒక ప్రతినిధి చెప్పారు ఈ మొత్తం అయినకు ఈ వేళాకరువ ఆయన కోయంబత్తూరుకు వచ్చినప్పుడు బహూకరిస్తారు

బీగం అబ్దుల్లా

కొడైకెనాల్, జూలై 15—బీగం అబ్దుల్లా ఆమె బృందం మధురైనుంచి నేటి మధ్యాహ్నం ఇక్కడకు వచ్చారు మధురైకు అంతకు ముందు వారు విమానంలో వచ్చారు

ఈ ఉదయం షేక్ అబ్దుల్లా, పోలీసు అధికారులు వెంట ఉండగా, కోహినూర్ బంగళాలుంచి వాహ్యాళికి వెళ్లి గంట తర్వాత తిరిగి వచ్చారు వాహ్యాళి సమయంలో కొడైకెనాల్ ఋతు పరిస్థితులను గురించి ఆయన భద్రతా అధికారులతో చర్చించినట్లు తెలుస్తున్నది.

నీఫా పరిపాలనా వ్యవస్థలో మార్పులు

బాధ్యతలు హోంశాఖకు అప్పగింత

న్యూఢిల్లీ, జూలై 15:

భారత విదేశాంగ శాఖ కిందవుండేటూ వచ్చిన నీఫా పరిపాలనా బాధ్యతలు నెలరోజుల కిందట దేశీయ వ్యవహారాల శాఖకు మార్పు చేయబడినట్టు అధికార ప్రతినిధి ఒకరు నేడిచ్చట వెల్లడించారు

ఈశాన్య సరిహద్దు ఏజెన్సీ (నీఫా) ప్రాంతాన్ని దేశీయ వ్యవహారాలశాఖ బాధ్యతకు అప్పగించడంతో, ఆ ప్రాంతం పరిపాలనా విభాగాల పేర్లను మార్చువేయాలని నేడు కేంద్రప్రభుత్వం అత్యున్నత స్థాయి చర్చలలో నిర్ణయించింది

నీఫా అయిదు సరిహద్దు డివిజనులుగా (కామెంగ్, సుభన్‌సిరి, పీయాంగ్, లోహిత్, తిరాప్) విభజించబడి ఉంది.

ప్రతి డివిజనుకు పొలిటికల్ ఆఫీసరు, అడిషనల్ పొలిటికల్ ఆఫీసరు, అసిస్టెంటు పొలిటికల్ ఆఫీసరు వగైరా హోదాలుకల ఉద్యోగులను విడి విడిగా నియమించబడి ఉన్నారు

ఈ లోజన జరిగిన నిర్ణయం ప్రకారం ప్రతి డివిజనును ఇకనుంచి జిల్లాలుగా పరిగణిస్తారు దేశములోని ఇతర పోలిటికల్ పొలిటికల్ ఆఫీసర్లను ఇకనుంచి డిప్యూటీ కమిషనర్లుగా పరిగణిస్తారు ఇలాగే ఇతర ఉద్యోగం పేర్లలోకూడా మార్పులు జరుగుతాయి

నీఫా పరిపాలనా వ్యవస్థలో ఇప్పుడున్న పేర్లకు, ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో అర్థంలేదని, దేశంలోని మామూలు పరిపాలనా వ్యవస్థతో సమాన స్థాయిని నీఫాకుకూడా ఉండడానికి ఇప్పుడు పేర్ల మార్పు జరిగిందనికూడా ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు. రాష్ట్రపతి ఉత్తర్వుద్వారాతాం మార్పులు అమలులోకి రాగలవు

నీఫాను దేశీయ వ్యవహారాలశాఖ కింద ఉంచడంతో, ఒక్క వాగరాష్ట్రం మాత్రమే విదేశాంగశాఖ అధికారంకింద ఉంటుంది.

తారాపోర్వాలాకు శిక్ష

దామోదరం రెడ్డి విడుదల

హైదరాబాద్, జూలై 1 : 'టెక్కా' వాటాల అమ్మకం కేసులో శ్రీ పి. తారాపోర్వాలాకు ఆరవ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు శ్రీ రామనారాయణ్‌రెడ్డి నేడు ఒక ఏడాది పాటు శిక్షాకాలం, 500 రూపాయల జరిమానా విధించారు శ్రీ దామోదరరెడ్డిని విడుదల రాదిగా విడుదలచేస్తూ తీర్పు చెప్పారు.

శ్రీ తారాపోర్వాలాకు మరో రెండు నేరాలుకూడాను అయిదేసి సంవత్సరాల పంతున జరిమానాలు ఆరేసి మాసాల శిక్షలు విధించబడ్డాయి

తారాపోర్వాలా శిక్షలు ఒకటి ఒకే పాటి అమలు జరుగుతాయి.

ఢిల్లీకి రాష్ట్రపతి రాక

న్యూఢిల్లీ, జూలై 15—రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ మూడు నాలుగు వారాల క్రితం రాబాదులోవుండి, నేటి ఉదయం విమానంలో ఇక్కడికి వచ్చారు విమానాశ్రయం వద్ద రాష్ట్రపతికి స్వాగతం చెప్పడానికి వచ్చిన వారిలో ప్రధాని శ్రీ శాస్త్రి కూడా వున్నారు

AGRICULTURAL COURSE

ఈ కోర్సులు S. S. L. C/std. XI అర్హతలు (సెకండ్/థర్డ్ క్లాసు) కలిగిన పోస్టల్ విద్యార్థులుగా కలుపబడును. కాంపోజిట్ కోర్సులు అక్టోబరులో ప్రారంభమై మద్రాస్ సబ్జెక్టులు వ్యవసాయ పరీక్షలకు విద్యార్థులకు శిక్షణ ఇవ్వబడును. విజయము పొందిన విద్యార్థుల మంచి తీరుకు స్కేలులో ప్రభుత్వోద్యోగములు పొందుటకు అర్హులు. ఈ పథకపు విద్యార్థులకు దక్కని ఉద్యోగములు సంపాదించేట్టుకు. విద్యార్థులకు సౌలభ్యంకూడా ప్రాక్టికల్ శిక్షణ యివ్వబడును. పోస్టల్ పనిలేదు. ప్రిన్సిపాల్, రత్నాల్ కాలేజీ మెయిన్ రోడ్ 75 సెకండ్ ఏం ఎ. సీ జి బిందుమాధవరావు, B.Sc, B.E., A.M.I.E. (India), The Principal, MADRAS COLLEGE OF ENGINEERING; 97, Swami Naikan St, Madras-2

గూడ్సు రైలు ఇంజన్ పట్టాలు తప్పినమూలాన

గుంటూరు - విజయవాడ రైలు ఆలస్యం : ప్రజల యిబ్బంది

విజయవాడ, జూలై 15 గుడ్సుబండి ఇంజన్ పట్టాలు తప్పటంవల్ల సాయంకాలం 4—15 నిమిషాలకు బయలుదేరి యిక్కడికి సుమారు 6 గంటలకు రావాల్సిన గుంటూరు—మచిలీపట్నం రైలు సుమారు రెండు గంటల ఆలస్యంగా వచ్చింది కృష్ణాకెనాల్ స్టేషనుదగ్గర యీ సంఘటన జరిగింది. ఒక స్టేషన్‌కు మరో స్టేషన్‌కు మధ్య గుంటూరునుండి వచ్చే రైలు రెండు గంటలు ఆలస్యమవటంతో ప్రయాణికులు చాలా యిబ్బందిపడవల్సి వచ్చింది వాళ్లేరుకు ప్రయాణం చేయాల్సివచ్చిన ప్రయాణికులు కనెక్షన్ రైలు అందక రాత్రి బాగారంచేయాల్సి వచ్చింది

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్క్, జూలై 15

ప్రారంభం ధర	30,10
ముగింపు ధర	30 10

వర్జీనియా పొగాకు రైతులకు శిక్షణ

రాజమండ్రి, గుంటూరులలో ఏర్పాటు

మద్రాసు, జూలై 15:

రాజమండ్రిలోని కేంద్ర పొగాకు పరిశోధక సంస్థలో, వర్జీనియా పొగాకును పండించడంలో మేలురకం పద్ధతులలో ఉచితంగా శిక్షణ యివ్వడానికి ఏర్పాట్లు జరిగాయి

రైతులు, క్యూరర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకొనవచ్చు నారుమడులు పెంచడం, మొక్కలు నాటడం, అకు కోత, క్యూరింగ్, గ్రేడింగ్ పద్ధతులలో మెళకువలను, కాస్ట్రియంగాను, ఆచరణ రీత్యాను ఈ శిక్షణ ఇస్తారు బోధన తెలుగు, ఇంగ్లీషులలో జరుగుతుంది

ఈ శిక్షణ రెండు భాగాలుగా వుంటుంది ఒకటి పూర్తి కోర్సు 1965 సెప్టెంబరు 15 నుంచి 1966 మార్చి 15 వరకు—ఇది పొగాకు ఉత్పత్తికి సంబంధించిన అన్ని విషయాలకు సంబంధించి వుంటుంది రెండవది క్యూరింగ్ కోర్సు ఇది 1966 జనవరి 15 నుంచి మార్చి 15 వరకు వుంటుంది

రాజమండ్రి సంస్థలో క్యూరింగ్‌కు సంబంధించిన శిక్షణతోపాటు గుంటూరులోని అనుబంధ సంస్థలో ఇందుకు సంబంధించిన స్వల్పకాల శిక్షణ కూడా వుంటుంది

దానికితోడు పొగాకు సంబంధించడానికి సంబంధించిన మూడు దశలలోను రైతులకు వారం రోజులపాటు స్వల్పకాల శిక్షణకు (ఆచరణకు సంబంధించినది) ఏర్పాటు కూడా జరుగుతున్నది.

తయారు చేయువారు

ది వజీరోసుల్తాన్ టొబాకో కంపెనీ లిమిటెడ్

హైదరాబాద్ (ఆంధ్ర ప్రదేశ్)

హైకోర్టు

సిగరెట్లు

నిరుపమాన నాణ్యం

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసువాసు సం ఆషాఢ బహు తిథి: 1965 సం జూలై 17 శనివారం ఆశ్లే తిథి: తె 3—3/; ఉత్తర: ఉ. 4—47; వర్జ్యం: ప. 10—34 మొదలు 12—18 వరకు

1965 సం. జూలై 18 ఆదివారం ఆశ్లే కంటు తె 5—0; పూ ఫా: శ్రీ వర్జ్యం: ప. 11—42 మొదలు 1—25 వరకు.

ఆంధ్రపత్రిక

ఉత్తరకోస్తాంధ్ర యునైటెడ్ ప్రెస్ అసోసియేషన్ వారి సంయుక్త సహకారముతో ప్రకటింపబడు దినపత్రిక

కళాయతనము పరమ ధర్మపథములెల్లన్ (మహాభారతము)

శ్రీవిశ్వావసువాసు సం. ఆషాఢ బహు తిథి శనివారం

గోవా సమస్య

—o—

గోవా రాజకీయ భవిష్యత్తును తేల్చడానికి కాంగ్రెసు అధిష్టాన వర్గం చేసిన నిర్ణయం ఎంతో ఉచితంగా వుంది అందుకు కారణం వుంది ఒక సమస్య వచ్చినప్పుడు దానిని అట్లా నానుస్తూ కూర్చొన్నందు వల్ల ఎటువంటి లాభం లేదు అందులోనూ ఆ సమస్య ఉద్రేకాలను రెచ్చగొట్టేది అయినప్పుడు దానిని వెంటనే తేల్చి అ తగాదాను, తన్మూలమైన ఉద్రేకాలు సమసిపోయేట్లు చెయ్యాలి అందుకు అధికార సంయుక్తమైన మార్గాలను గాక స్వచ్ఛమైన ప్రజాస్వామ్య మార్గాలను అనుసరించిడం ఎప్పుడూ మంచిది ఇప్పుడు గోవా సమస్య విషయంపై ఢిల్లీలో జరిగిన నిర్ణయం ఇటువంటిదే ఈ నిర్ణయంవల్ల కుదిరిన ఏర్పాట్లలో ఇప్పుడు గోవాలో అధికారంలో వున్న ప్రభుత్వం రాజీనామా ఇవ్వటం, శాసన సభను రద్దు చెయ్యటం, సంవత్సరం తిరగక ముందే ఎన్నికలు జరపడం—ఇన్ని వ్యవహారాలు వున్నాయి ఇందులో ఒక్కటి కూడా ప్రజాస్వామ్యేతరమైన విషయం లేదు

ఈ ఒప్పందంలో భాగస్వామి అయిన గోవా ముఖ్యమంత్రి శ్రీ బందోడ్కర్ ఇది "రిఫరెండమ్' కాదని అంటున్నారు. కాని నిజమాలోచిస్తే ఇది ఒక విధమైన రిఫరెండమ్ వంటిదే అవుతుంది దీనికి ఈ కుదిరిన ఒప్పందంలో రిఫరెండమ్ అన్న పేరుతో ఎందుకు చెప్పలేదంటే రాజ్యాంగంలో రిఫరెండమ్‌ను జరపడానికి అవకాశాలు కల్పన కాలేదు ఆ కారణంచేతనే ఈ ఎన్నికలపద్ధతి అనుసరించ బడుతున్నది ఈ ఎన్నికలు ఈ సమస్యను ఎట్లా తేల్చాలో, అందుకు గాను నిర్ణయించినట్లు చెప్పబడుతున్న అంశాలు స్పష్టతరంగా లేవు శ్రీ బందోడ్కర్ ఒక విధంగా చెపుతున్నారు మహారాష్ట్రలో గోవా ఇప్పుడే చేరాలా లేక శ్రీ నెహ్రూ చెప్పిన 10 సంవత్సరాలతర్వాత చేరాలా అన్నది ఈ ఎన్నికలలో తేలవలసి వున్నదనియనీ అనుచున్నారు ప్రధానమంత్రి వివరణ ఇంకో విధంగా వుంది. ఇచ్చట ఈ తేడాలు లేకుండా చూచుకుంటే బాగుండేవుండేది

ప్రధానివివరణలోని సారాంశం ఇది— ఈ ఎన్నికలు మూడు అంశాల ఆధారంగా జరుగుతాయి 1 గోవా మహారాష్ట్రలో చేర్చాలా, 2 మైసూరులో చేర్చాలా, 3 లేక ఇప్పుడు వున్నట్లే కేంద్ర పాలిత ప్రాంతంగా వుండి పోవాలా?— ఇట్లా ఈ మూడు ప్రశ్నలు ప్రజల ముందు వుంచబడి, వారి ఇష్టం ఏమిటో తెలుసుకొని ఆ ఇష్ట ప్రకారం ఈ సమస్య పరిష్కారం చెయ్య బడుతుంది. ఇందులో శ్రీ నెహ్రూ పెట్టిన 10 సంవత్సరాల గడువు ప్రస్తావన కూడా వుంది

ఇందులో మైసూరుకు గాని, మరి ఇంకొకరికోగాని కోపతాపాలు కలగవలసిన అవసరం కనిపించదు. గోవాలో ప్రజలకు నిజంగా మైసూరులోనే చేరాలని వుంటే వారు ఈ ఎన్నికలలో మైసూరుకే అనుకూలంగా ఓటు చేయవచ్చు ఇటువంటి ప్రజాస్వామ్య విహితమైన పరిష్కార మార్గం ఈ జటిల సమస్యను పరిష్కరిందడానికి కుదర్చబడినప్పుడు, మైసూరు నాయకులు వృథా దురాగ్రహాలపాలు కావడం ఎందుకో అర్థం కాకుండా వుంది ఈ దురాగ్రహాన్ని మాన్తుంటే వారికీ గోవా ప్రజలలో బలం లేదని, అందువల్లనే ఈ వ్యవహారాన్ని శ్రీ నెహ్రూ పెట్టిన 10 సంవత్సరాల గడువు వరకు సాగదియ్యాలని పట్టుబడుతున్నారని అర్థం చేసుకోవలసి వస్తున్నది

ఇంతకూ ఈ సమస్య విషయంలో కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు వారు ఏమి, ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి ఏ మి ధైర్యసాహసాలతో, వ్యవహరించడమే కాక ప్రజ్ఞాప్రాభవాలు కూడా ప్రదర్శించి, ఎవ్వరికీ కష్టం కలగవలసిన అవసరం లేని పద్ధతిని ఈ సమస్యను పరిష్కరించడానికి సంతరించి పెట్టారు

వీరు ఈ సమస్యను త్వరితగతిని పరిష్కారం చెయ్యవలసిన అవసరం కూడా వుంది గోవా ఆదాయం 12 కోట్ల రూపాయలు కేంద్రం ఇంకో 11 కోట్ల రూపాయలు ఇస్తేనే కాని ఈ ప్రాంతం బండి నడవటం లేదు ఈ ప్రాంతమే గనుక ఏకో ఒక రాష్ట్రంలో చేరితే కేంద్రానికి ఈ రు 11 కోట్లు ఖర్చు తగ్గిపోతుంది గోవా పెద్ద కీలక ప్రాంతం ఏమీ కాదు. ఇటువంటి ప్రాంతాలు ఇంకా కొన్ని వున్నాయి వీటి వ్యవహారం కూడా కేంద్రం ఈ విధంగా తేల్చడం అవసరం ఢోలేజ్వరు జరిగిన ఏర్పాటులో మైసూరు ప్రదర్శిస్తున్న ఆగ్రహానికి కారణం కనిపించదు ఆ ఆగ్రహానికి మైసూరువారు దూ పీ స్తున్న ఉపపత్తులుకూడా సమంజసంగా లేవు ఇందులో నిజంగా వారికి క్రోధం కలిగించే సంగతి ఏదన్నా వుంటే ప్రధాన మంత్రి అధికారికంగా ఈ సంగతిని గూర్చి ప్రకటనచేసేదాక ఆగి అప్పుడు తమ అభిప్రాయాలను ప్రకటించినా చెప్పుకున్నా అర్థం వుండేది. ఇప్పుడు ఈ నిర్ణయం జరిగిందంటే అది మహారాష్ట్ర, మైసూరు అభిప్రాయాలు తెలియక గోవాలోని ఇతర పక్షాల అభిప్రాయాలు పట్టించుకోనక చేసిందికాదు అన్ని విషయాలు ఆలోచించే కాంగ్రెసు అధిష్ఠాన వర్గం ఈ నిర్ణయాన్ని చేసినట్లు తోస్తున్నది

—o—

కృష్ణానది నీటిమట్టం

విజయవాడ జూలై 16 కృష్ణానది నీటి మట్టం విజయవాడ ఆనకట్ట వద్ద నేటి ఉదయం 12 27 అడుగులు వున్నది

విశాఖ ఉక్కు ప్రాజెక్టు-2

1950 వరకు దేశంలో విశాఖపట్నం అంతటి పెద్దజిల్లా లేదు. అప్పుడు ఆ జిల్లా రెండుగా విభజించబడింది. పూర్వపు విశాఖపట్నంజిల్లా అప్పుడు విశాఖపట్నము, శ్రీకాకుళం జిల్లాలుగా రెండుగా పరిదిద్దబడింది అప్పుడు యీ విశాఖపట్నం జిల్లాలో 10 తాలూకాలు వున్నాయి. ఈ జిల్లా వైశాల్యం 5200 చదరపుమైళ్లు 1966 జనాభా లెక్కల ప్రకారం యీ జిల్లా జనాభా 2288976 మైళుకు 440 మంది చొప్పున జనం నివసిస్తున్నారు ఇది జన సాంద్రత ఇందుకు కారణం వుంది ఈ జిల్లాలో అధికభాగం కొండప్రాంతం ఏజెన్సీ ప్రాంతం ఆ ప్రాంతాలలో జనాభా పెరుగుదల చెప్పుకోతగినదిగా వుండదు మైదానపు ప్రాంతాలలో, ఏజెన్సీప్రాంతాలలో జనాభా పెరుగుదలలేదు తక్కువగా వుంటుంది అయితే విశాఖపట్నం తాలూకాలో మాత్రం జనాభాసాంద్రత 1561గా వుంది ఇది దేశంలో జనసాంద్రత (1125)కన్నా కూడా అధికం విశాఖపట్నం పట్నాన్ని తీసుకు చూస్తే ఆ పట్టణం జనాభా 1951 లో 108942గా వున్నది 1961 వాటికి 68 16 శాతం పెరిగింది 1961 లో ఈ పట్టణం జనాభా 181683 ఈ పెరుగుదలతోకాక అధికజనావళ్లు సంభవించినదే అయినా, ఇందులో ఆ పట్టణం రవాణా కేంద్రంగా పరిశ్రమలకు స్థానికంగా స్వాతంత్ర్యం అవతరణాలంలో సంపాదించుకున్న అధిక్రమాధ్యక్షయొక్క అక్షణము స్పష్టమవుతున్నాయి.

ఈ జిల్లా ముఖ్యపట్టణం విశాఖపట్టణం ఇది ఒక రేవుపట్టణం ఈ రేవు జాతీయ ప్రాధాన్యం కల్గినది ఈ పట్టణంలోకి ఎట్లా ఉన్నప్పుడు అయినది పరిశీలిస్తే అది కొంచెం వింతగా కనిపిస్తుంది అట్లా అని అందరి పెద్దఆశ్చర్యం వున్నదనికాదు విశాఖపట్నం అన్నదాన్ని నిజంగా వైశాఖపట్నం అనాలి అనగా వైశాఖనిక్షత్రము అని అర్థము విశాఖుడుగా కార్తికేయుడు అది అతని పట్టణము కార్తికేయుడు దేవతంకు సేనాని జరోపజాతీయులకు 'మార్సు' ఎట్టివాడో భారతీయులకు విశాఖుడు అట్టివాడు అనూచానంగా ఇందుకు సంబంధించి ఒకకథ విన వస్తూ వుంది కొన్ని వందల సంవత్సరాలక్రితం ఒకనౌక అంధ్రదేశంవారుగా కాకినాడ్రాకు బయలుదేరాడు అరాజ దారిలో ఇప్పుడు యీ పట్టణంవున్న ప్రదేశంలో మజిలీ చేశాడు ఆ రాజు ఇష్టుడైనము విశాఖుడు ఆ ప్రదేశం తనకు సుఖవాసానికి వదగుచోటే అయిన అక్కడ తన ఆ ఇష్టుడైనం పేరున వైశాఖ దేవాలయాన్ని నిర్మించాడు ఆ దేవునికి అంగీకం చేశాడు ఇప్పుడు శాన్ అఖాతం అన్నది పుష్కలోటనకు వరిగ్గా దక్షిణాన ఆ దేవాలయం వుండేది అంటారు అతర్వాత ముద్రం అక్కడ తీరప్రాంతాన్ని కోసింది ఆ దేవాలయం సముద్రంలో కలిసిపోయింది ఇది కూడా జరిగి చాలకాలమైంది అయితే అప్పటికే ఆ దేవుని ఆలయం పేరున యీ పట్టణం పెరిగింది ఆ ఆంధ్ర రాజు ఎక్కడ కార్తికేయునికి దేవాలయం నిర్మించాడో అంటారో ఇప్పటికీ జనం ఆ ప్రాంతాన్ని అతిపవిత్రమైన ప్రదేశంగా భావిస్తూ వుంటారు

ఈ జిల్లా ఈశాన్య నైఋతిదిక్కులగా వ్యాపించివుంది ఉత్తరాన ఒరిస్సారాష్ట్రము శ్రీకాకుళం జిల్లాలు వున్నాయి తూర్పున బంగాళాఖాతం వుంది తూర్పుగోదావరిజిల్లా వుంది జిల్లా తీరరేఖ దీర్ఘమైనది లోపలంచొచ్చుకొని వచ్చినది లోతైనది చాలాభాగం కొండలతో నిండివుంది దిక్కుమాలినవిధంగా వుంటుంది తూర్పు కనుమల సముద్ర తీరంతో సమాంతరంగా వ్యాపించివుండి పశ్చిమదిక్కున పరిపాటులను దిద్దాయి ఈ కొండలో అనేక వాగులు తోగులు పుట్టి దక్షిణంగా ప్రవహించి తూర్పున మళ్లి సముద్రంలో పడుతున్నాయి ఎరి నదులని కూడా అనవచ్చు ఈ నదులలో చంపావతి గోస్తని శారదా నదుల తాండవ ప్రధాన మైనవి ఇవి మైదానపు నదులు మాచ్ ఖండ్ శీలేరు ఏజెన్సీప్రాంతంలో ప్రవహిస్తున్నాయి

దీనిబట్టి వ్యక్తమవుతున్న విషయం ఇది ఈ జిల్లాయొక్క నైసర్గిక స్వరూపం ఒక జలజనిస్థానం నుంచి ఆగ్నేయంగా నీటి వాలుగావుండి మన్మథప్రవాహ దేశంగా పరిణామం చెందివుంది ఈ వాలు ముందు ఏజెన్సీ నుంచి ఆగ్నేయంగా మైదానపు ప్రాంతంవైపునకు వంగి అక్కడనుంచి గిరి ప్రదేశ ప్రత్యారతధాత్రి నుంచి నెమ్మదియైన వాలుతో సముద్రంవైపునకు విస్తరించింది ఆ దువల్లనే ఇక్కడ అల్పవర్షపాతపు జెడత లేదు ఎగువన 40 అంగుళాల వర్షం పడుతుంది సాగుకు లాయకీ అయిన నేలలు కొల్లలుగా వున్నాయి అని పారవంతములైనవి

ఈ జిల్లాలో శీతోష్ణ పరిస్థితి ఒక్క విధంగా వుండదు సముద్రతీరంలో గాలి తడిగా వుండి ఉష్ణోగ్రతను అదుపులో పెడుతూ వుంటుంది లోపలకు పోయినకొద్దీ వేడి ఎక్కువ ఏజెన్సీ పరిసర ప్రాంతాలలో ఉష్ణోగ్రత మరీఎక్కువగా వుంటుంది ఫీబ్రవరి జూన్ నెలల మధ్య వేసవి మండిపోతుంది అప్పుడు వాసారు వస్తుంది వేడి తగ్గుతుంది నవంబరునెల దగ్గరపడినకొద్దీ రోజుకాలం ఉష్ణోగ్రత బాగా తగ్గుతుంది అదుపులోకు చలికాలం ప్రసిద్ధమైంది

విశాఖపట్నం పట్టణంలో వర్షపాతం సగటున 37 89 అంగుళాలు ఇందులో 20 27 అంగుళాలు ఆగ్నేయ ఋతు పవనాలవల్లను 12 47 అంగుళాలు నైఋతి ఋతుపవనాలవల్లను సంభవిస్తున్నది మిగిలినవర్షం జనవరి మొదలు మేనెల వరకు ఋతుపవనేతర కాలంలో పడుతుంది 1923 లో యీ పట్టణంలో ఘోరమైన వర్షాలు కురిశాయి అప్పుడు 24 గంటలలో 22 దుక్కుల వర్షం కురిసింది

విశాఖపట్నం పెద్ద రైల్వే జంక్షను ఇది మద్రాసు—హావ్రా బ్రాడ్‌గేజుమార్గంలో వుంది ఈ మార్గం అంతా డబ్బాగా జరుగుతోంది రైలుమార్గం చేడుబాంది ఇప్పుడు ఈ ప్రాంతంతో దండకారణ్య—బాలంగిర్—కిరిబురు రైలుమార్గాన్ని నిర్మిస్తున్నారు ఇది బాదాపు పూర్తికావస్థలో వుంది దండకారణ్యం మొదలైన అంతరంతో భూభాగం నుంచి సరుకులను ముఖద్వారాలను చేరవేయడానికి ఇది ఉపయోగపడుతుంది

విశాఖపట్నం మద్రాసు—కలకత్తా—లంకలోడ్డుమీద వుంది జిల్లాలో అల్పప్రాంతాల నుంచి ఈపట్టణానికి మంచిరోడ్లువున్నాయి

విశాఖపట్నం గొప్ప రేవుపట్టణం ఈ రేవు నైసర్గికమైనది ఇక్కడ నౌకాశ్రయం నౌకానిర్మాణ కేంద్రం బాల్‌టిక్స్ నౌకా తుడ్డి కర్మాగారం వున్నాయి వీటివలన ఆ పట్టణం ప్రాముఖ్యం పెరిగింది ఇప్పుడు యీ రేవును ఎక్కువ హౌలువిచ్చి ఆదాయానికి వీలుగా విస్తరిస్తున్నారు ఆ విస్తరణ కార్యక్రమం నడుస్తూ జరుగుతోంది

విశాఖపట్నంలో విమానాశ్రయం వుంది ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ వారి విమానాలు ఇక్కడ ఆగుతాయి హైదరాబాదు, కలకత్తాలతో వైమానికంగా సర్వీసుగాను (అనగా సరాసరి) ఇతర ప్రాంతాలతో పరోక్షంగాను అనుసంధానాలు ఏర్పాటైవున్నాయి.

పోవరం జారేజిని నిర్మించి అక్కడి నుంచి ఎడమవైపుకాలువ పూర్తిచేస్తే అంతరంగిక జలమార్గాలుగూడా మనుగా ఏర్పడతాయి అప్పుడు విశాఖపట్నం పోర్టు రైలుదిళ్ల ఇనుపగనులు, కొత్తగూడెం బొగ్గుగనులు, కెల్లంకొండ మన్నపుగనులు—ఇవన్నీ యీ జలమార్గాలచేత గోదావరి కృష్ణా పడులచేత ఆ పడుల నుంచి త్రవ్వబడిన కాల్వలచేత అనుసంధించబడతాయి

విశాఖపట్నంలో బెలిపోర్ ఎస్టేంబివున్నది భారతదేశంలోని ఇతర ప్రాంతాలతోనేగాక ఆంధ్రప్రదేశ్‌లోని అతి పెద్ద పడులలో పెన్నానది మూడవది తరచుగా క్షామాలూ ఎల్లప్పుడూ ధాన్యాల కొరత ఏర్పడే అనంతపురం కడప నెల్లూరు వంటిఅభివృద్ధి చెందని తక్కువ అభివృద్ధి పొందిన ప్రాంతాలకు పరిహారమైనట్లు ఈ నది ప్రవహిస్తున్నది ఆ ప్రాంతాల ప్రజల ప్రయోజనం కోసం పెన్నా నది పనులు పూర్తయినంత ఎక్కువగా వినియోగించుకోవటం, ఏ బాధ తాయితో మైన ప్రభుత్వానికైనా పవిత్రమైనదర్మం

ఈ లక్ష్యం కోసం ఆంధ్ర ప్రభుత్వం చేస్తున్న పెద్ద ప్రయత్నాలలో సోమశిల ప్రాజెక్టు ప్రతిపాదన ఒకటి నదిలో తొలిసారి చోట 960 అడుగుల పొడవైన రాతి ఆనకట్ట, 570 అడుగుల పొడవైన, ప్రవాహ మార్గం ఎడమ పార్శ్వంలో ఉభయ పార్శ్వాలలోనూ ఉన్న మిట్టలంనా 540 అడుగులు 175 అడుగులు పొడవున్న మిట్టల ఆనాటలతో కలుపుతూ, నీరు పొంగిపొర్లని 256 అడుగుల పొడవైన ఒక కాంక్రీటు ఆనకట్ట ఈ ప్రాజెక్టులో ఉంటాయి

ఈ ప్రాజెక్టు పూర్తయితే కావలి కనుపూరు కాలంలో క్రింద పాగు అయ్యే 129 లక్షల మాగాణి ఎకరాలు కొత్తగా నీర్పడే పెన్నా దక్షిణ కాల్వ క్రింద లక్షఎకరాలు, కర్మాగార నిర్మాణదశలో వారి అవసరాలకోసం వ్యవస్థంగా వాడుకోవచ్చు

ఈ నీటివనరుల దాదాపు 20 క్యూసెక్కులదాకా వుంటుంది కర్మాగారం నిర్మాణదశలోని అతర్వాత పనిప్రారంభవుదశలో ఈ నీటి మొత్తం సరిపోతుంది ఇది సరిపోదు అనుకుంటే, తుళ్లగా మేపాద్రిగడ్డ రిజర్వాయరు నుంచి ఇంకో 20 క్యూసెక్కుల నీటిని సమకూర్చుకోవచ్చు

తాండవరిజర్వాయరునని అప్పుడే ప్రారంభమైంది. 1968 నాటికి ఇది పూర్తి అవుతుంది అప్పుడు ఎన్నా రిజర్వాయరుద్వారా 120 క్యూసెక్కుల నీటిని అదనంగా ఉక్కు కర్మాగారానికి వస్తుయిచేసే పీలు కల్పితుంది రైవాడ గోదావరి పంపింగ్ స్కీములు పూర్తి అయ్యేదాకా ఈ నీటిని విడివాగింటకో వస్తుంది ఈ స్కీములు పూర్తి అయ్యే తర్వాత ఉక్కుకర్మాగారానికి నీటిమోల నీరు అదిస్తుంది (1) మ దిమర్రోవా నీటిసరఫరాపథకం: ఇది రోజుకు 6 లక్షల గ్యాలన్లు మంచినీటిని సమకూర్చుతుంది (2) గోవ్రపీ పథకంవలన రోజుకు 15 లక్షల గ్యాలన్లు (3) గంభీరగడ్డ రిజర్వాయరు పథకం ద్వారా రోజుకు 18 లక్షల గ్యాలన్లు (4) మేపాద్రిగడ్డ ఎడమ వైపు రోజుకు 10 లక్షల గ్యాలన్లు (5) మల్కాపురం ఇన్‌ఫిల్ట్రేషన్ సూత్రములవల్ల 1 లక్ష గ్యాలన్లు లభిస్తాయి ఇట్లా మొత్తం రోజుకు 50 లక్షల గ్యాలన్ల మంచి నీరు సరఫరా కాగల నీళ్లు వున్నాయి.

ఈ మొత్తంలో పురపాలక సంఘంవారు వస్త్రతంవున్న పరిశ్రమలు, రైల్వేలు కలిపి మొత్తం 39 లక్షల గ్యాలన్ల నీటిని వినియోగించుకుంటున్నారు ఇంకా మిగిలినవీరు రేవులోను లక్షల వ్యవస్థానములలోను వినియోగం అవుతున్నది

ఇప్పుడు తిలపూడి రిజర్వాయరు స్కీము 179 లక్షల 25 వేల రూపాయల ఖర్చుతో అమలుజరుగుతున్నది అది పూర్తియయితే ఈ పట్టణానికి రోజుకు 110 లక్షల గ్యాలన్ల మంచినీరు సరఫరా అవుతుంది ఇది పూర్తి కావడానికి 2 సంవత్సరాలు పడుతుంది

1993 నాటికి విశాఖపట్నం పట్టణానికి అవసరం కాగల మంచినీటి సొకర్యాలను అంచనా వేసి ఆ ప్రాతిపదికను యీ పథకం ఆలోచించబడింది విశాఖపట్నంలో అభివృద్ధి చెందే పరిశ్రమల అవసరాలు గూడా యీ పంథర్భంలో దృష్టిలో ఉంచుకొనబడినాయి అయితే ఇప్పుడు యీ మొత్తంనీరు అంతా పురపాలక సంఘంవారికి వెంటనే అవసరం లేదు అందువల్ల ఆ నీటిని ఉక్కుకర్మాగారం వారు, కర్మాగార నిర్మాణదశలో వారి అవసరాలకోసం వ్యవస్థంగా వాడుకోవచ్చు

ఈ నీటివనరుల దాదాపు 20 క్యూసెక్కులదాకా వుంటుంది కర్మాగారం నిర్మాణదశలోని అతర్వాత పనిప్రారంభవుదశలో ఈ నీటి మొత్తం సరిపోతుంది ఇది సరిపోదు అనుకుంటే, తుళ్లగా మేపాద్రిగడ్డ రిజర్వాయరు నుంచి ఇంకో 20 క్యూసెక్కుల నీటిని సమకూర్చుకోవచ్చు

తాండవరిజర్వాయరునని అప్పుడే ప్రారంభమైంది. 1968 నాటికి ఇది పూర్తి అవుతుంది అప్పుడు ఎన్నా రిజర్వాయరుద్వారా 120 క్యూసెక్కుల నీటిని అదనంగా ఉక్కుకర్మాగారానికి వస్తుయిచేసే పీలు కల్పితుంది రైవాడ గోదావరి పంపింగ్ స్కీములు పూర్తి అయ్యేదాకా ఈ నీటిని విడివాగింటకో వస్తుంది ఈ స్కీములు పూర్తి అయ్యే తర్వాత ఉక్కుకర్మాగారానికి నీటిమోల నీరు అదిస్తుంది అప్పుడు రైవాడ తాండవ రిజర్వాయరులోని నీటిని ఇరిగేషన్ పనులకు ఉపయోగించుకోవచ్చు ఇది జరిగినప్పుడు మేపాద్రిగడ్డ గోవ్రపీజలాలు విశాఖపట్నం ప్రజలకు మంచినీటిసరఫరా చేయడంకోసం ప్రత్యేకంగా ఉపయోగపడతాయి

ఈ స్కీములను అమలుజరపడంద్వారా విశాఖపట్నానికి, విశాఖపట్నం ఉక్కుకర్మాగారానికి, మంచినీటిని పుష్కలంగా సరఫరా చేయవచ్చు ఇందులో దీని ఒక్కటి చేరిపోయినా ఆ లోటును తక్కినవి తీరుస్తూ వుంటాయి

తాండవ రిజర్వాయరుదగ్గరనుండి ఉక్కుకర్మాగారం దగ్గరవు త్రవ్వేకాల్వ పొడుగు 75 మైళ్లు వుంటుంది ఇది శారద వరాహ నదులమీదుగా వస్తుంది ఈ పని అంతా పూర్తికావడానికి 319 లక్షల 83 వేల రూపాయలు ఖర్చుఅవుతుంది ప్రభుత్వం రూ పీ స్కీమును ఎప్పుడో మంజూరుచేసింది

భవనాలు నిర్మాణం అవుతున్నాయి రోడ్లు వేస్తున్నారు ఇతర సొకర్యాలు కల్పన అవుతున్నాయి పర్వీసట్టం—తుని రోడ్డు మంచి దాము నిర్మాణం అవుతున్నచోటికి రోడ్డు వేశారు ఇంతవరకు ఒ్రా పనులు పూర్తి అయినాయి ఇప్పుడు స్టీల్‌పే పనులు మట్టిడామ పనులు ప్రారంభం అయినాయి 1968 నాటికి ఇవన్నీ పూర్తిఅవుతాయి

నెల్లూరుజిల్లాకుజీవగర్ర సోమశిల రిజర్వాయరు

పెన్నానది పొడవునా ఎక్కడ ఆనకట్ట కట్టినా అడుగులు పడుతుంది ఇది ఒక్కటే కాదు ఈ నదిపై ఎక్కడ ఆనకట్ట కట్టినా ఆ ప్రదేశం ముంపుకు గురవుతుంది ఇదంతా ఒక ఎత్తు అయితే

చర్మవ్యాధులకు

బాధపడువారికి ఒక సంతోష్య విషయము —
మా ప్రధాన వైద్యులు
ఆర్ శంకరనారాయణన్, B A BL

ప్రఖ్యాతి సిద్ధ వైద్యులు, చర్మ వ్యాధుల నిపుణులు యీ క్రింది కేంద్రములకు వస్తున్నారు
తామర, తెల్లమచ్చలు, చిడుము, సోరియాసిస్ వగైరా వ్యాధులు గలవారు వారిని సంప్రదించి ఔషధములు పుచ్చుకొనండి

మచిలీపట్నం 18 జూలై ఇంద్రభవన్,
తాడేపల్లిగూడెం 19 జూలై శాంతినివాస్, రైల్వే స్టేషన్‌దగ్గర,
రాజమండ్రి 20 జూలై శాంతినివాస్ మెయిన్ రోడ్,
కాకినాడ: 21 జూలై వసంతవిహార్, మెయిన్‌రోడ్

ANANDA VAIDYASALAI,
PALNI (S I)

అజీర్ణము వల్ల ఎందుకు బాధ పడతారు?

హ్యూలెట్స్ మిక్స్చర్

వాడి త్వరగా నివారణను పొందండి

ఎదగెదిలేదని మరియు చింత తీర్చుకోలేక పేద గ్రామాల ఆకలి పోగొట్టి మందకొడితనాన్ని కలిగిస్తాయి హ్యూలెట్స్ మిక్స్చర్ అతిశ్వరగా దీని నివారణను కలిగించును కడుపులో జీర్ణ రక్షణ పూర్తగా ఏర్పడుతుంది. జీర్ణ కలిగించే అన్ని రసములను పరిపరచి తిన్న ఆహారము జీర్ణించుటకు ఉపకరించును హ్యూలెట్స్ మిక్స్చర్ చంటిపిల్లల జీర్ణాశయ రోగములకు కూడా మంచి విశేషగుణములను కల్గించిన హ్యూలెట్స్ మిక్స్చర్‌ను వాడండి

C) హ్యూలెట్ & సన్ (ఇండియా)
ప్రైవేట్ లిమిటెడ్
86/A వయలియప్ప నాయక్ స్ట్రీట్,
మద్రాసు-3

రాష్ట్రపతి డాక్టర్ ఎస్ రాధాకృష్ణన్ ఈనెల 13 వ తేదీన భద్రాద్రి రామాలయంలో రామచంద్ర దర్శనానంతరం శఠగోపం స్వీకరించారు

రాయలసీమ క్షామ నివారణకు రు. 100 కోట్లతో ప్రత్యేక సంస్థ

కడప జిల్లా రాజకీయ మహాసభ సూచన

కడప, జూలై 15

రాయలసీమలో శాశ్వతంగా క్షామనివారణకై అభివృద్ధి పనులు జరిపించే నిమిత్తము కనీసము రు 100 కోట్ల మూలధనముతో ప్రత్యేకంగా ఒక సంస్థను ఏర్పాటుచేయాలని రాష్ట్రప్రభుత్వమును కోరుతూ కడపజిల్లా రాజకీయ మహాసభ తీర్మానించింది

అర్థికంగా, పారిశ్రామికంగా వెనుకబడిన రాయలసీమ అభివృద్ధిని శీఘ్రగతిని సాధించుటకు 'రాయలసీమ అభివృద్ధి మండలి'ని వెంటనే ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ సమావేశ మలోక తీర్మానం కూడా చేసింది.

ఈ రెండు తీర్మానములను మాజీ మంత్రి శ్రీ కడప కోటిరెడ్డి (ఎం ఎల్ సి), శ్రీ ఆర్ సీతారామయ్యగార్లు ప్రతిపాదించగా శ్రీ వై ఆదివారాయణరెడ్డి (ఎం పి), శ్రీ టి. చంద్రశేఖరరెడ్డిగార్లు బలపరచారు

ఈ నెల 9 10 తేదీలలో ఇక్కడ జరిగిన రాజకీయ మహాసభలో దాదాపు 100 తీర్మానాలు ఆమోదించారు జిల్లాలో క్షామ పరిస్థితిపై చేసిన తీర్మానాల్లో ఇలా వివరించారు

కడప జిల్లాలో ఇంతవరకు వర్షాలు పడక భూములు దుక్కులు గాక రైతులు భయాందోళన చెందుతున్నారు రెండువారాల్లో వర్షాలు పడకపోతే మెట్టపైర్లుగాని, వరిగాని పండించే వీలులేదు గనుక ప్రభుత్వము ఈ జిల్లాలో ఏర్పడనున్న క్షామ పరిస్థితులను గమనించి యిప్పటినుండి శ్రద్ధ వహించి ప్రజలను జీవనభృతి కల్పించే మార్గాలు చూడాలి జిల్లాలో శాశ్వత కరవు నివారణకై తగు చర్యలు తీసుకోవాలి రాజంపేట తాలూకాలో తొగురుపేట ప్రాజెక్టును, రాయచోటి తాలూకాలో పాపిఘ్ని, కుశావతి ప్రాజెక్టులను, పిడ్డవటం తాలూకాలో పగిలేరు మీద పందిపల్లె ప్రాజెక్టును, దిగువ పగిలేరు ప్రాజెక్టు ఎడమ వైపు కాల్వను వాల్గవ పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసిందిగా కోరుతున్నాము. పెన్నానదిపై కడుకు దిగువన కట్టే ప్రాజెక్టుల కారణముగా పెన్నకు చివరి ప్రాంతమైన చిత్తూరు, అనంతపురం, కర్నూలు కడప జిల్లాలో ముందుకాలంలో ఆర్థిక పరిస్థితులు అనుకూలించి చిన్న, పెద్ద ప్రాజెక్టులు కట్టుకునేదానికి, అవసరమైతే డైవర్షన్‌లు నిర్మించుకోడానికి, లిఫ్ట్ ఇరిగేషన్‌పథకాలు పెట్టుకునేదానికి అభ్యంతరాలు లేనివిధంగా రాయలసీమ ప్రాంతములోని నీటిమీద రాయలసీమ రైతులకు హక్కుల రక్షణకుగాను ప్రభుత్వము తగు కట్టుబాట్లు చేయాలి

కడప జిల్లా ప్రజలు గండికోట ప్రాజెక్టును నిర్మించాలని చాలా ఏండ్లుగా ఆందోళన చేయుచున్నారు కరవుకాటకాలతో బాధపడే ప్రజలకు ఆయువుపట్టు అయిన ఈ ప్రాజెక్టును 4వ ప్రణాళికలో చేర్చకపోవడము చాలా నిరాశకరము గండికోట ప్రాజెక్టు నిర్మాణము జరుగకముందు పెన్నానది నీటిని ఏ ఇతర ప్రాజెక్టుకు ఉపయోగించకూడదు వాల్గవ ప్రణాళిక మొదటి సంవత్సరములోనే గండికోట ప్రాజెక్టును నిర్మించేందుకు ప్రభుత్వము పూనుకోవాలి

కడప జిల్లాలో విద్యుచ్ఛక్తి సరఫరా విస్తరణ అవసరమైన పుంది. పారిశ్రామిక కార్యక్రమాలకు ఈ జిల్లాలో ఎక్కువ అవకాశాలున్నవి ఈ జిల్లా ప్రజలు 70 శాతము వర్షము మీదను, కపిల బావుల మీదను ఆధారపడి వ్యవసాయము సాగిస్తున్నారు వ్యవసాయాభివృద్ధికి కూడా విద్యుచ్ఛక్తి అవసరము పెద్ద నీటి వనరులుగాని, ప్రాజెక్టులుగాని లేని, మెకుకబడిన కడపజిల్లాకు విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో అధిక ప్రాధాన్యతను యివ్వాలని కోరుతున్నాము"

సోమశిల రిజర్వాయరు

(4 వ పేజీ తరువాయి)

పోయి, అనేక కుటుంబాలకు నిరాశ్రయం అయ్యేటట్లున్నందున, యీ నీటి ప్రమాణాన్ని 330 అడుగులకు తగ్గించబడింది బ్రిడ్జ్ పై ఉపరితలం ఎత్తు 290 అడుగులుగా ఉంచాలని నిశ్చయించారు ఇందువల్ల అవసరమైన మడ్డిని నిల్వ చేయవచ్చు మద్రాసుపట్టణానికి అవసరమైన నీటిని తీసికొనేందుకు వీలుగా యీ నీటి వినియోగానికి కనీసం ఉండవలసిన స్థాయి 295 అడుగులుగా నిర్ణయించారు ఇందుకు అవసరమైన నీటిని 40 అడుగుల ఎత్తు తలుపులను ఏర్పాటు చేయడంద్వారా నిల్వ చేస్తారు

దీని క్రింద ఆయకట్టు అంతా నెల్లూరు జిల్లాలోనే ఉంటుంది ఈ జిల్లాలోనుండి బడిన తాలూకాలయిన కావలి, ఆత్మకూరు, రాపూరు, వెంకటగిరి, గూడూరు తాలూకాలలోని భూములకు నీటిని సరఫరా చేస్తుంది ఈ ప్రాంతంలో నల్లరేగడి, గరప, ఇసుక భూములు ఉన్నాయి కాని ఈ ఆయకట్టులో ఉన్నదంతాగరప భూమియే ఇదిసాగుకు మంచిదను లెక్క ఇక్కడ వర్షం వైబుతి బుతువవనాల సమయంలో చాలా తక్కువ అందువల్ల యీ కారణంలో ఇక్కడ నీటి సరఫరాకు రిజర్వాయరును నిర్మించవలసిన అవసరం ఎంతయినా ఉంది

సోమశిలవద్ద పెన్న పై నిర్మించే రిజర్వాయరు యీ విధంగా నెల్లూరు జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాలకు జీవగర్ర. క్షామ ప్రాంతాలలో కనీసం కొన్నిటినుండి అయినా యీ రిజర్వాయరు క్షామాన్ని తొలగిస్తుంది దీనివల్ల రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి బాగా పెరుగుతుంది

ఇందువల్ల యీ పథకాన్ని వీలయినంత శీఘ్రంగా అమలు చేయవలసి ఉన్నది

నేపాలుకు భారత లవణం

ఒప్పందంపై సంతకాలు

కాట్మండూ, జులై 14 రాగల మూడు సంవత్సరాలలో నేపాలకు అవసరమైన మొత్తం ఉప్పును భారతదేశం సరఫరా చేయటానికి యిక్కడ ఒక ఒప్పందంపై భారత్, నేపాలు దేశాలు సంతకాలు చేశాయి నేపాలు ఉప్పుసంస్థకు భారత ఆహార వ్యాపార సంస్థకు యీ ఒప్పందం కుదిరింది భారత ఆహార సంస్థ ప్రతినిధివర్గానికి శ్రీ ఐ పి దండా నాయకుడు

ఈ ఒప్పందం ప్రకారం ప్రతిసంవత్సరం భారతదేశం 55 వేల టన్నుల ఉప్పును నేపాలుకు సరఫరా చేస్తుంది ఈ సరఫరాలు సెప్టెంబరు నెలనుండి ప్రారంభం కాగలవు

ఒక సంవత్సరం నుండి పనిచేస్తున్న నేపాలు ఉప్పుసంస్థ భారతదేశం సరఫరా చేస్తున్న ఉప్పును సరిహద్దులలో ఏడు ప్రదేశాలలో స్వీకరించి తమ కార్యాలయాలద్వారా నేపాలులో మూలమూలలా పంపిణీ చేస్తుంది

అల్యూమినియం ఇటుకలు

కలకత్తా, జులై 14—కేంద్ర గాజు, సిరామిక్ పరిశోధనా సంస్థ దేశంలో లభిస్తున్న పదార్థాలతోనే అల్యూమినియం ఇటుకలను తయారు చేసే ప్రయత్నంలో సఫలమైంది 96 శాతం అల్యూమినియం లక్రైడ్ గల ఈ ఇటుకలు, ఉక్కు పరిశ్రమలలో బ్లాస్ట్ ఫర్నేస్‌లలోనూ, పోకింగ్ పిట్లులోనూ, హీటింగ్ ఫర్నేసులలోను పుపయోగించేందుకు పనికి వస్తాయి

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, జులై 16: కి అయ (వకాల్‌రాం అండ్ కంపెనీ, ఉస్మాన్‌గంజ్) హైదరాబాద్

1 తెల్ల జొన్నలు	74—80
2. పచ్చ జొన్నలు	
3 పచ్చ జొన్నలు	65—66
4 పసుపు	85—123
5 కందులు	82—92
6 ఎర్రకందులు (చిన్నవి)	74—76
7. పెసలు	85—92
8 మినుములు	64—70
9 అలసంకలు	
10 శనగలు	116—118
11 ఉలవలు	62—64
12 బొల్లము	35—52
13 మిర్చి	160—200
14 చింతపండు	150—205
15 ఉల్లిగడ్డ	13 50—19
16 గోధుమలు	112—120
17 ఎర్ర గోధుమలు	90—95
18. మక్క గోధుమలు	102—104
19 కుసుమలు	75—80
20 నువ్వులు	140—185
21 ఇలాతి పటుకు చిన్నది	102—117
22 ఇలాతిపలుకు పెద్దది	150—154
23 అముదాలు	86—88
24. ప్రత్తి గింజలు	52—54
25 మంచిమావి	
26 పెద్ద కందిపప్పు	120—125
27 చిన్న కంది పప్పు	106—112
28. మినప్పప్పు	87—93
29 పెసరపప్పు	120—122
30 శనగపప్పు	128—136
31. పిరిశనగపప్పు	112—121
32. అంకపప్పు	
33 ధనియాలు	150—165
34 ఇలాతికాయ	100—103

వెండి మార్కెట్

హైదరాబాద్, జులై 16 పమ్మిదాల రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం, నగలు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాద్, ఫోన్ నెంబరు 43080

1 వెండి 1 కిలోగ్రాము రు	290—00
2 వెండి 10 గ్రాములు రు	3 00

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, జులై 16

వెండి కిలోగ్రాం	రు 297—00
వెండి చిల్లరధర 10 గ్రాములు	రు 3—05

వేరుశనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100 కిలోగ్రాములు రెటి	రు 252—265

వేరుశనగకాయలు

బోల్డు 80 కిలోగ్రాములు సుపీరియర్	
కోడై పటాణి	రు 110—00

ఆముదం

100 కిలోగ్రాములు తిరువత్తూరు	రు 197—00

కొబ్బరినూనె

ఫీలిప్ ఎం ఎక్	రు 79—00
ఆలోనే	రు 78—00
రాజా	రు 78—00

వేరుశెనగపిండి

72 కిలో బస్తా	రు 35—75

సరిహద్దుల రక్షణలో రాష్ట్రాల సహకారం

కలకత్తాలో శ్రీ నందా ఉద్ఘాటన

కలకత్తా, జులై 15

"ఆయా రాష్ట్ర అధికార వర్గాల సహకారం సహాయం అడుగడుగునా వుంటేనే గాని, ఏ సరిహద్దు రక్షణ దళమైనా గట్టిగా సమర్థవంతంగా పనిచేయడం కష్టమ"ని దేశీయాంగ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా యిక్కడి అన్నారు

సరిహద్దు దళాల విస్తరణ పరిపాలన ముప్పుగు అధికారాలను కేంద్రం హస్తగతం చేసుకునే విషయమై 2వ్వర గంటలసేపు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రితో అతని ఇంటి వద్దనే చర్చించిన దేశీయాంగమంత్రి అటు పిమ్మట పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పై విధంగా అన్నారు

శ్రీ నందా, సీనియర్ చర్చలో రాష్ట్ర అధికారులుకూడా కొంతసేపుదాకా పాల్గొన్నారు తర్వాత శ్రీ నందా, ఒక్కరే శ్రీ సేన్‌తో ఒక అరగంటసేపు మాట్లాడారు

రెండు రోజులపాటు ఉత్తర బెంగాల్ ప్రాంతాలలో పర్యటన ముగించుకుని శ్రీ నందా ఇక్కడకు వచ్చి ఈ సాయంకాలము న్యూఢిల్లీ బయలుదేరి వెళ్లారు

సరిహద్దులోగల "తిన్ బిఘా" వద్ద ఒక రక్షణ కట్ట కట్టడంవల్ల పాకిస్తాన్ అక్కర లేని ఆందోళనపడి బెంగపడుతున్నది అది అనవసరం అన్నారు శ్రీ నందా ఎందుకంటే ఇందువల్ల జరిగే నష్టమేమీలేదు అది చాలా చిన్న విషయం అని శ్రీ నందా అన్నారు

ఈ రక్షణ నిర్మాణం తిన్ బీఘా ఒడ్డంటే "దహగ్రామ్"కి, పాకిస్తాన్ ప్రధాన భూభాగానికి మధ్య జరుగదలెచిన ప్రతిపాదించారు ప్రతిపాదనలో ఉన్న పారిశ్రామిక భద్రతా దళం గురించి ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఈ రక్షణదళంవల్ల కార్మికులకు ఎట్టి అపకారము జరుగదు అన్నారు ఇది కార్మికులకు, దేశానికి మేలు ఒనగూర్చే ప్రతిపాదన ఈ దళంవారు, నిద్రపోక చప్పుడు జరుగకుండాను కార్మికులలో క్రమశిక్షణకు భంగం కలుగకుండాను చూస్తారు అని దేశీయాంగమంత్రి వివరించారు

ఈ ఉదయం ఆయన ఉత్తర బెరుబారి ప్రాంతం, మణిక్‌గంజులు పర్యటించారు లని కూడా అంగీకరించబడింది

కనీస వేతనాల చట్టం సమీక్ష

ప్రత్యేక అధికారి నియామకం

న్యూఢిల్లీ, జులై 15. కనీస వేతనాల చట్టం అమలుజరుపబడుతున్న విధానం గురించి సమీక్షించేందుకు కేంద్ర కార్మిక ఉపాధిమంత్రిత్వశాఖలో ఒక ప్రత్యేక అధికారిని నియమించటం జరుగుతుంది

రాష్ట్రప్రభుత్వాలతోనూ, కార్మికులుయజమానుల కేంద్ర సంస్థలతోనూ సంప్రదించి కార్మిక వేతనాలలో మార్పులు, వీటిని అమలు జరిపే యంత్రాంగంలో మార్పుల విషయమై ఈ అధికారి సూచనలు చేస్తారు

మంగళవారంనాడు జరిగిన భవన నిర్మాణ విషయాల పారిశ్రామికసంస్థ సమావేశానికి అధ్యక్షతవహిస్తూ కేంద్ర కార్మిక ఉపాధి శాఖ మంత్రి శ్రీ సంజీవయ్య యీ విషయాలను తెలియజేశారు

భవన నిర్మాణం పరిశ్రమలో ఉద్యోగులకు రక్షణ తదితర విషయాలపై ఒక సమగ్రమైన శాసనం ఉండటం అవసరమని ప్రభుత్వం యీ సంస్థ అంగీకరించింది ఈ [illegible] చట్టం ప్యాక్టరీచట్టానికి [illegible] వుండాలని కూడా అంగీకరించబడింది

తెల్ల వెంట్రుకలుండవు

పొగడడం మాకు ఇష్టంలేదు కాని "మా కేష్ రంజన్" ఆయుర్వేదిక్ పెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగామార్చుటమే కాక తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చి, ఊడిపోతున్న నల్లని వెంట్రుకలే ఎదుగు ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపువృద్ధి పరచును లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు లాభం లేకున్న డబ్బు వాపసు ధర రు 10/-

Punjab Ayurved Bhavan (65)
P O Katri Sarai (Gaya)

పండిత శ్రీ గోపాలాచార్యులవారి
ఓషధామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం ప్రైవేటు లిమిటెడ్
మదురాపురి-17

గొంగళి పురుగుల నిర్మూలన యజ్ఞం

లండన్, జులై 15 లండన్‌కు 60 మైళ్ళదూరంలోవున్న న్యూహాంనే నగరంలో వింత దురదవ్యాధితో ప్రజలు బాధపడుతున్నారు

గతసంవత్సరం యీ దురదవ్యాధి వ్యాపించింది ఈగలవలన దురద వ్యాపించినట్లుగా ప్రజలు మొదట్లో గోక్కోవటం ప్రారంభించారు అయితే యీ దురద తగలవలన వ్యాపించలేదనీ, గొంగళిపురుగులవలన వీర్పడిందనీ వైద్యులు కనుగొన్నారు ఈ గొంగళిపురుగులు శరీరంలోగల వెంట్రుకలు మానవుల శరీరంపైబడి, ఆ వెంట్రుకలకు మానవశరీరాన్ని బొబ్బలెక్కించే ద్రవం వుండటంచేత ప్రజలు యీవిధంగా బాధపడుతున్నారు ఈ గొంగళిపురుగులునివసించేపొదలను తగులబెట్టమని పురపాలక సంఘం వారిని చేసిన గొంగళిపురుగుల నివారణ సంఘం అగ్నిమాపకదళాన్ని కోరింది అయితే యీ చర్య వలన పట్టణంలో అగ్నిప్రమాదాలు ఏర్పడే ప్రమాదం వున్నందున యీపని చేయటానికి అగ్నిమాపకదళంవారు నిరాకరించారు అందుచేత యీ పొదలపై హెలికాప్టర్లద్వారా కీటకాలను చంపేమందు చల్లాలని నిశ్చయించారు ఈ పొదలు బాగా జనసమ్మర్దంవున్న ప్రదేశాలలో వున్నందున యీ ఉద్దేశ్యాన్ని విరమించుకొన్నారు

ఈ గొంగళిపురుగులబెడద నివారణీయమైన ఉపద్రవం కనుక పురపాలక విధులను నిర్వహించడానికి వీలులేదని వ్యాయశాస్త్ర నిపుణులు వాదించారు అయినప్పటికీ మనుష్యుల పొదలపై కీటకాలను చంపేమందు చల్లించేందుకు, పురపాలక విధులను నెరవేర్చించేందుకు పురపాలక సంఘం నిశ్చయించింది

సరిహద్దుల్లో ఉద్రిక్తత కొనసాగింపే చైనా లక్ష్యం

పెకింగ్ నిరసన పత్రానికి భారత్ జవాబు

న్యూఢిల్లీ, జులై 15: భారత్—చైనా సరిహద్దులలో ఉద్రిక్తతను కొనసాగించి, తన భారత్ వ్యతిరేక ధోరణిని సమర్థించుకునేందుకు, ఆధార రహితమైన, అసంబద్ధమైన ఆరోపణలను చైనా చేస్తున్నదని, భారత ప్రభుత్వం ఇక్కడ చైనా రాయబార కార్యాలయానికి అందజేసిన అధికారిక పత్రంలో పేర్కొన్నది

మే 29 వ తేదీన సిక్కిం టిబెట్టు సరిహద్దునుదాటి, ముగ్గురు భారతీయ సైనికులు ఇద్దరు చైనా మహిళలను బలవంతంగా ఎత్తుకు పోయారంటూ చైనా చేసిన ఆరోపణ ఆధారరహితమని ఆ పత్రంలో స్పష్టం చేశారు చైనా అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవాలన్న కోరిక భారత ప్రభుత్వానికి లేనప్పటికీ, , టిబెట్‌లో చైనా విధానాల వల్ల పెరిగిపోతున్న అసంతృప్తిని ఎదుర్కొనేటందుకు భారత్‌కు వ్యతిరేకంగా ఆరోపణలను ఉత్పత్తి చేయడం మార్గంకాదని ఆ పత్రంలో పేర్కొన్నారు

జూన్ 14 వ తారీఖున చైనా పంపిన నిరసన పత్రానికి సమాధానంగా, పై పత్రాన్ని ఇక్కడి చైనా రాయబార కార్యాలయానికి, గత మంగళవారంనాడు అందజేశారు

ఆ పత్రంలో ఇలా వుంది:

"మే 29 వ తేదీన భారతీయ సైనికులు ముగ్గురు సిక్కిం— టిబెట్ సరిహద్దును దాటి, గూఢచారి చర్యలు, పీడింపు చర్యలు సాగించి, ఇద్దరు చైనా యువతులను బలవంతంగా ఎత్తుకు పోయారంటూ చైనా పత్రంలో చేసిన ఆరోపణలపై భారత ప్రభుత్వం పూర్తిగా దర్యాప్తు చేసింది భారత్, చైనా సరిహద్దుల ఉద్రిక్తత కొనసాగించి, తమ భారత వ్యతిరేక వైఖరిని సమర్థించుకునేందుకు అసంబద్ధమైన, ఆధార రహితమైన ఆరోపణలను వుంజాను వుంజాలుగా అల్లవలసిన అవసరం చైనా ప్రజా రిపబ్లిక్‌కు కలిస్తున్నందుకు, భారత ప్రభుత్వం తన విచారాన్ని వ్యక్తం చేస్తున్నది

"1890 సంవత్సరంలో ఆంగ్లో—చైనా మహాసభ సిక్కిం టిబెట్టు సరిహద్దులను గుర్తించిన విషయం చైనా ప్రభుత్వానికి తెలుసును ఆ మహాసభలో భారత్, చైనాలు రెండూ ఉన్నాయి నిర్దిష్టంగా, స్పష్టంగా కనిపించే హద్దు ప్రాంతాలగుండా ఆ సరిహద్దు రేఖ ఉన్నది ఆ సరిహద్దు భారత్—చైనాలకు ఉభయులకూ బాగా తెలుసును భారత అధికారులు చిత్తశుద్ధితో ఆ సరిహద్దును గౌరవించి, ఏ సమయంలోనూ ఏ ప్రదేశంలోనూ దానిని దాటి వెళ్లలేదు కనుక, భారత్ సరిహద్దుల అతిక్రమణ కానిస్తున్నదని చైనా ప్రభుత్వం ఆరోపించటం వ్యర్థమైన పని

"మే 29 నాటి సంఘటనను గురించి దర్యాప్తు చేయగా ఇద్దరు టిబెట్ వనితలు పారిపోయివచ్చి సిక్కిం చేరుకున్నారని తెలిసింది వారి పేర్లు చైనా పత్రంలో పేర్కొన్న పేర్లు కావు పహంచరాని అర్థిక పరిస్థితులవల్ల, చైనా ప్రభుత్వం టిబెట్ ప్రజల మీద ఆచరిస్తున్న అణచివేత చర్యలవల్ల తాము అక్కడనుంచి పారిపోయి వచ్చినట్లు ఆవనితలు భారత అధికారులతో చెప్పారు

సిక్కింలో రక్షణ యివ్వవలసిందనీ, టిబెట్ తిరిగి వెళ్లాలన్న కోరిక తమకే మాత్రమూ లేదనీ, ఆ వనితలు దీనంగా మొరపెట్టుకున్నారు ఈ సంఘటనను దాచిపెట్టేందుకు, భారత సైనికులు టిబెటన్ మహిళలను బలవంతంగా ఎత్తుకొచ్చారన్న కథను చైనా ప్రభుత్వం అల్లిందన్న విషయం అర్థమవుతూనే ఉన్నది

"ఆధారరహితమైన, కల్పించిన కట్టుకథలతో నిండిన చైనా నిరసన పత్రాన్ని భారత్ పూర్తిగా తిరస్కరిస్తున్నది చైనా అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకోవాలన్న కోరిక భారత ప్రభుత్వానికి లేనప్పటికీ, టిబెట్టులో చైనా అనుసరిస్తున్న విధానాలవల్ల ఇక్కడ పెరిగిపోతున్న అసంతృప్తిని ఎదుర్కొనేందుకు భారత్‌పై ఆరోపణలను ఉత్పత్తి చేయటం మార్గంకాదని స్పష్టం చేస్తున్నది."

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 29

Applications are invited for undermentioned posts. Age as on 1 1 1965 must be within the prescribed age limits. Relaxable for Government servants, except where otherwise specified. Upper age limit relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates and upto 45 years for displaced persons from East Pakistan migrated on or after 1 1 64. No relaxation for others save in exceptional circumstances, and will in no case be relaxed beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified Higher initial pay may be granted to specially qualified and experienced candidates, except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelope for each post at least of size 23 x 10 cms. Indicating thereon name of post for which forms are required Commission may remit fee in the case of genuinely indigent and bona fide displaced persons from East Pakistan migrated on or after 1 1 64 Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview

Closing date for receipt of applications with treasury receipt or crossed Indian Postal Order for Rs 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes), 16th August, 1965 (30th August, 1965 for applicants from abroad)

One post at S No 7(b) and posts at S Nos. 10 and 11 permanent. Two posts at S No 8 permanent but appointment on temporary basis Posts at S. Nos. 1, 2, 9 and 13 temporary but likely to be made permanent. Fifteen posts at S No 8 temporary but likely to continue indefinitely. Two posts at S No. 7(a) one post at S. No. 7(b) and posts at S. Nos. 3, 4, 5, 6 and 12 temporary but likely to continue

One post each at S No 7(a) and 7(b) reserved for Scheduled Castes/Scheduled Tribes two posts at S No 6, four posts at S No 8, one post at S No. 13 and post at S No 10 reserved for Scheduled Castes, one post at S No 6 and two posts at S No. 8 reserved for Scheduled Tribes candidates, if such suitable candidates available otherwise treated as unreserved.

1 ONE OFFICER ON SPECIAL DUTY (PHARMACY INSTITUTE), DIRECTORATE GENERAL OF HEALTH SERVICES, MINISTRY OF HEALTH Pay Rs. 1300—60—1600 Age 50 years & below Qualifications essential (i) Degree in Pharmacy/Pharmaceutical Chemistry/Pharmacology from a recognised University or equivalent. (ii) Minimum of seven years' experience in a senior capacity in an educational institution providing courses of study in Pharmacy and related fields or a Research Laboratory or administrative experience in Drug Control Administration or Drug Control Laboratory

2 ONE POST IN GRADE III OF THE INDIAN STATISTICAL SERVICE, MINISTRY OF HOME AFFAIRS Pay Rs 700—40—1100—50/2—1250. Age between 25 and 35 years—for all including Government servants. Qualifications essential (i) Second class Master's Degree in Statistics, Mathematics or Economics. (ii) Five years experience in Statistical work/investigation/research in recognised institutions or Government departments or commercial concerns of repute (iii) Evidence of acquaintance with modern developments in Statistical and allied sciences

3 ONE CHEMIST, DIVISION OF SOIL SCIENCE & AGRICULTURAL CHEMISTRY, I A.R.I., NEW DELHI Pay Rs 700—50—1250 Age 40 years & below Qualifications essential (i) Master's Degree in Chemistry or Soil Science or M Sc (Tech) or Associate I A R I with specialisation in Plant Chemistry (ii) About seven years' research experience in Organic Chemistry relating to isolation analysis and assay of biological active plant products as evidenced by published papers.

4 ONE GENETICIST (WHEAT), I.A R.I., SIMLA CENTRE Pay Rs. 400—40—800—50—950 Age 30 years & below Qualifications essential (i) Master's Degree in Botany or Agricultural Botany or Agriculture with specialisation in Plant Breeding and Genetics or Associate I A R I in Plant Breeding and Genetics (ii) About three years' research experience in Plant Breeding and Genetics as evidenced by published papers

5 TWO ASSISTANT MINERAL TECHNOLOGISTS (ASSAY), INDIAN BUREAU OF MINES, MINISTRY OF STEEL & MINES Pay Rs 400—40—800—50—950 Age 35 years & below Qualifications essential (i) Master's or equivalent Honours Degree in Chemistry or Chemical Technology of a recognised University OR A degree in Metallurgy or Metallurgical Engineering of a recognised University/Institute with specialisation in analysis of ores, metals and minerals. (ii) Training in all aspects of inorganic analysis including polarographic and other analytical methods. (iii) About three years experience in a laboratory concerned with utilisation of ores minerals.

6 TEN ASSISTANT CHEMISTS, GEOLOGICAL SURVEY OF INDIA, MINISTRY OF STEEL & MINES Pay Rs 350—25—500—30—590—EB—30—800 — EB —30—830—35—900 Age 30 years & below Qualifications essential (i) Master's Degree in Chemistry or equivalent. (ii) About two years' experience in Analytical Chemistry relating to rocks, minerals, ores, metals, alloys etc, and assaying of precious metals or similar experience

7. (a) TWO ASSISTANT HORTICULTURISTS AND (b) TWO HORTICULTURAL DEVELOPMENT OFFICERS, GOVERNMENT OF HIMACHAL PRADESH. Pay Rs. 250—25—550/25—750 Age 35 years & below Qualifications essential (i) Master's Degree in Horticulture or Botany or Agricultural Botany or Agriculture or Associateship of I A.R I with specialisation in Horticulture or Genetics and Plant Breeding or equivalent and (ii) Practical experience of running orchards and [for one post at (a) only] of research work in Horticulture OR (i) Degree in Horticulture or Agriculture or Botany, and (ii) About three years' practical experience of running an orchard and [for one post at (a) only] of research work

8 17 SCIENTIFIC ASSISTANTS (CHEMICAL), (a) 3 FOR GENERAL CHEMICAL LABORATORY, (b) 4 FOR PAINT & HIGH POLYMER LABORATORIES, (c) 7 FOR OIL LABORATORY AND (d) 3 FOR METAL LABORATORY NATIONAL TEST HOUSE, CALCUTTA & BOMBAY, D G.S &D Pay Rs 325—15—475—EB—20—575 Age 30 years & below Qualifications essential M Sc Degree in Pure or Applied Chemistry or a Degree in Chemical Engineering (for all posts) OR a Degree in Paint Technology [for posts at (b)] OR a Degree in Chemical Technology [for posts at (c)] OR a Degree in Metallurgy [for posts at (d)], of a recognised University or equivalent.

9 FOUR SENIOR SCIENTIFIC ASSISTANTS, INDIA METEOROLOGICAL DEPARTMENT Pay Rs 325—15—475—EB—20—575 Age 30 years & below Qualifications essential Master's Degree in Meteorology or Geophysics or Physics or Mathematics or Applied Physics or Physical Chemistry or equivalent Note Candidates with Maths, or Physical Chemistry should have passed B A/B Sc examination with Physics as one of the subjects of study

10 ONE LECTURER (PHYSICS), INDIAN SCHOOL OF MINES, DHANBAD Pay Rs 400—400—450—30—600—35—670—EB—35—950 Age preferably above 25 years. Qualifications essential (i) Second class M Sc Degree in Physics of a recognised University or equivalent (ii) Specialised knowledge in Optical Spectroscopy (iii) About three years' experience in teaching in a University or Institution of degree standard and/or research

11 ONE LECTURER (MATHEMATICS), INDIAN SCHOOL OF MINES, DHANBAD Pay Rs 400—400—450—30—600—35—670—EB—35—950 Age preferably above 25 years Qualifications essential (i) Second class M Sc Degree in Mathematics or equivalent. (ii) About three years' experience

క్రీడారంగం

అఖిల భారత క్రీడామండలి

కొత్త సభ్యుల పేర్ల ప్రకటన

న్యూఢిల్లీ జులై 16—అఖిలభారత క్రీడా మండలికి జనరల్ కె. ఎం కరియప్పను అధ్యక్షునిగా నియమించారు

ఉపాధ్యక్షునిగా విజయనగరం మహారాజ కుమార్ నియమించబడ్డారు ఈ క్రిందివారు మండలిలో సభ్యులుగా వుంటారు శ్రీయుతులు ఎం ఆర్ కృష్ణ, హిరేన్ ముఖర్జీ ప్రేమ్ కృపాల్ శ్రీ హెచ్ పి వరన్ కె ఎన్ చెన్నా పి ఎన్ కాన్ టి డి రంగరామానుజన్ జె ఎం మెహతా విజయ్ మర్చంట్ ఎం ఎన్ మనూద్ బి డి లోయా మాధవన్ నాయర్ జె టి ఎం జిన్సన్ సురేంద్ర సింగ్ అలీరాజపూర్ బి పి బాస్కీ

శ్రీ బాస్కీ మండలికి కార్యదర్శిగా వ్యవహరిస్తారు

భారత్‌లో రష్యా ఫుట్‌బాల్ జట్టు యాత్ర

బొంబాయి జులై 16—రష్యన్ ఫుట్ బాల్ జట్టు ఒకటి నవ్వే అక్టోబర్—నవంబర్ మాసాలలో భారత్‌లో పర్యటించగలదని అఖిలభారత ఫుట్‌బాల్ సమాఖ్య కార్యదర్శి శ్రీ జియాఉద్దీన్ విన్న ఇక్కడ ప్రకటించారు

రష్యన్ జట్టు భారత్‌లో ఏడు మ్యాచ్‌లలో పాల్గొంటుంది అయితే మొత్తం 15 మ్యాచ్‌లను ఆడవలసిందిగా భారత్ ఫుట్‌బాల్ సమాఖ్య రష్యాను కోరింది

జైదీప్ ముఖర్జీ ఓటమి

గాస్టాడ్ జులై 16— ఇక్కడ జరుగుతున్న అంతర్జాతీయ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలో పురుషుల సింగిల్స్ మొదటి రౌండ్‌లో భారతీయ ఆటగాడు జైదీప్ ముఖర్జీ విన్న ఆస్ట్రేలియన్ ఆటగాడు జాన్‌న్యూకాంబ్‌పై 2—6 4—6 తేడాలతో ఓడిపోయారు

గ్రీస్‌లో నూతన మంత్రివర్గం

రక్షణమంత్రిబర్బరఫ్‌సమస్యపై ప్రధాని పాపాండ్రియోరాజీనామా

ఎథెన్స్ జులై 16 గ్రీస్‌లో విన్నర్రాత్రి నూతన మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేసింది ప్రధాని జార్జి పాపాండ్రియో రాజీనామా సమర్పించిన కొన్ని గంటలలోగానే నూతన మంత్రివర్గం ఎన్నికైనది

లోగడ పార్లమెంటు సభ్యుడిగా వ్యవహరించిన జార్జి అధవాసియాడెస్ నోవాస్ నూతన మంత్రివర్గానికి నాయకుడు రక్షణశాఖ మంత్రిని బర్బరఫ్ చేయాలని పాపాండ్రియో యత్నించడమే ఈ పరిణామాలకు దారితీసింది

సైన్యంలోని మితవాదవర్గం అధికారులను తొలగించాలన్న ప్రధాని సంకల్పాన్ని రక్షణమంత్రి వ్యతిరేకించారు గ్రీస్‌రాజు రక్షణమంత్రి బర్బరఫ్‌కు అంగీకరించలేదు

నూతన ప్రధానికి వ్యతిరేకంగా ప్రదర్శనలు 100 మంది అరెస్టు

నూతన ప్రధాని నోవాస్‌కు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిగిన సందర్భంలో 100 మందిని అరెస్టు చేశారు

రాజసౌధం పరిసరాలలో పోలీసులకు ప్రదర్శకులకు సంఘర్షణలు జరిగాయి

భారతీయ వైమానిక దళానికి చెందిన హైటర్ విమానాల వోడకల భారీ వర్షాలు కురిసే లోపుగానే వి మానాలనుంచి ఆయుధాలను ప్రయోగించడంలో శిక్షణను పూర్తిచేసుకుంటున్నారు శిక్షణ సమయంలో హాంటర్ విమానంనుంచి ఒకేసారి ఎనిమిది రాకెట్లను ప్రయోగించిన దృశ్యాన్ని పై ఫొటోలో చూడవచ్చు

న్యాయస్థానాల అధికారం పాలక వ్యవస్థను చేటుకాదు

విమర్శలకు న్యాయమూర్తి సుబ్బారావు ప్రత్యుత్తరం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్ జులై 15

దేశంలోని వివిధ న్యాయస్థానాలలో వేలాది రిట్ దరఖాస్తులు దాఖలు అవుతున్నాయంటే న్యాయస్థానాలు తమ అధికారాన్ని వినియోగించుకోవలసిన సందర్భాలలోకూడా వినియోగించుకోకపోవడమే ఇందుకు కారణమని కేవలం సాంకేతికమైన నేపాలపై ఈ సందర్భాలలో తీవ్రమైన అన్యాయం జరుగుతున్నదనీ సుప్రీం కోర్టు న్యాయమూర్తి శ్రీ కె సుబ్బారావు నేడు ఇక్కడ చెప్పారు

దీని వలనగా ప్రజలకు న్యాయస్థానాలు న్న అధికారులు అన్న గౌరవం పోతోందని కూడా ఆయన తెల్పారు

అంతర్జాతీయ న్యాయ శాస్త్ర విషయాల భారతీయ సంఘం లాలాకు ఆంధ్ర ప్రదేశ్ శాఖ ఆధ్వర్యాన ఎల్బీనగర్‌లో ఏర్పాటైన సభలో మాట్లాడుతూ శ్రీ సుబ్బారావు ఈ అభిప్రాయం వ్యక్తం చేశారు రాజ్యాంగంలోని 136 వ అధికరణం క్రింద న్యాయస్థానాలకు లభించిన అధికారాలపై విధించబడిన రక్షకాల ఆంక్షలు ఆయన ఆమోదించలేకపోయారు

న్యాయస్థానాలు ఈ అధికారాలను వినియోగించుకున్నట్లయితే ఎరిపాలన యంత్రాంగం స్తంభించి పోతుందన్న వాదాన్ని ఖండిస్తూ అదిపరిపాటుని శ్రీ సుబ్బారావు చెప్పారు న్యాయ వచివాలయంనుంచి వేలాది ఉత్తర్వులు జారీ అవుతాయి అవి ఏమిటో మంత్రికిగాని కార్యదర్శికిగాని తెలియవు ఈ ఉత్తర్వుల మూలంగా కష్టనష్టాల పాలయ్యేవారు న్యాయం పొందడానికి న్యాయ స్థానాలకు వెడతారు ప్రభుత్వ ఉత్తర్వులలోని లోపాలను సవరించడానికి న్యాయస్థానాలు వారి దరఖాస్తులను స్వీకరిస్తున్నప్పుడు ఎరిపాలనా వ్యవస్థ ఎలా స్తబ్ధతపాలు అవుతుంది ? అని ఆయన అడిగారు

న్యాయ వ్యవస్థలు తప్పు చిత్రం ఎత్తు వ్యవహరించవచ్చునన్న వాదాన్ని కూడా శ్రీ సుబ్బారావు త్రోసిపుచ్చారు పైకోర్టులు అనుపాయితీని పాటించవలసి ఉంటుందనీ అవి మన్ననైనవైన బుద్ధితో విషయం పరిశీలనం చేస్తాయనీ ఆయన చెప్పారు

ఇలాంటి సందర్భాలలో బ్రిటిష్ న్యాయ శాస్త్రం అమెరికా చట్టాలకు సంబంధించిన ధర్మ సూక్ష్మాలపై కాలహరణం చేసేకంటే మనదేశం ఎదిష్టితులపైన దృష్టిని కేంద్రీకరించి ఈ అధికారాన్ని వినియోగించుకునే పద్ధతిని రూపొందించాలి అని శ్రీ సుబ్బారావు అన్నారు

పరిపాలకులు చేసే చట్టాలు న్యాయస్థానాలు జరిపే పరిశీలన ఒకే కార్యక్రమానికి సంబంధించిన రెండు అంశాలని వీరిలో ఒకరి పని మరొకరు ఎరిదిద్దుతున్నాయనీ ఆయన చెప్పారు

సంక్షేమ రాజ్యం నిర్వహించే రక్షకాల కార్యకలాపాలను పరిపాలకుల చట్టాలు క్రమబద్ధం చేసి అదుపుచేస్తాయి ఆ చట్టాల క్రింద సంక్రమించేవిధుల నిర్వహణకు ట్రిబ్యూనల్స్‌ను కూడా నిర్మాణం చేయడం జరుగుతుంది ఈ ట్రిబ్యూనల్స్‌ను ప్రభుత్వ సంస్థలను లదుపులో ఉంచేందుకు న్యాయస్థానాలు ప్రయత్నిస్తాయి అని కూడా శ్రీ సుబ్బారావు తెల్పారు

సంక్షేమ రాజ్యాన్ని నిర్మాణం చేసేందుకు శాసన సభలు చట్టాల చేయాలని రాజ్యాంగం నిర్దేశించిందనీ అంటే ప్రజలపొక్కుల విషయంలో జోక్యం కల్పించుకోవద్దని దానిని ఆదేశించిందనీ ఆయన వివరించారు

అయినప్పటికీ ప్రభుత్వం ప్రతి విషయంలోనూ జోక్యం కల్పించుకుంటున్నది కాబట్టి అనీతికి దేనబబ్బ అవకాశం ఎర్పడుతున్నదనీ శ్రీ సుబ్బారావు తెల్పారు మన దేశంవంటి వెనుకబడిన దేశాలలో ఈ రెండు అరిష్టాలు అదుపులో ఉంచటం అవసరమని కూడా నొక్కి చెప్పారు

ప్రభుత్వం తయారు చేసే చట్టాలు నిబంధనలు ఉత్తర్వులలో లోపాలు ఎలా వస్తున్నదీ వివరిస్తూ ప్రభుత్వాలు క్రమశిక్షణ అలవరచుకుంటే వాటిని సవరించుకోవచ్చునని శ్రీ సుబ్బారావుమాచించారు

ఇక్కడ క్రమ క్షణకు ఆయన మూడు అర్థాలు చెప్పారు ప్రతి ప్రభుత్వంలోను స్వాతంత్ర్యం వస్తు ఎష్టమైన బుద్ధిల పటిష్టమైన న్యాయశాఖ ఉండాలి చట్టాలను నిబంధనలను అమలు చేసేందుకు పాలనా యంత్రాంగం ఉండాలి అని విద్వాంసుల బృందాన్ని ఒకటి నియమించాలి ఈ చట్టాలను అమలు చేయవలసిన అధికారులు పరిపాలనకు రాజ్యాంగానికి సంబంధించిన చట్టాలను న్యాయస్థానాలు చేసే చట్టాలను అమలు చేయటంలో క్షణ పొందినవారు అయి ఉండాలి

సభకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి సత్యనారాయణరాజు అధ్యక్షత వహించారు

న్యాయ శాస్త్ర కళాశాల ప్రధానాధ్యాపకుడు శ్రీ జి వి సుబ్బారావు అంతకు ముందు సభికులకు స్వాగతం చెప్పారు సంఘ కార్యదర్శి శ్రీ ఐ ఎస్ నాయుడు వందన సమర్పణం చేశారు

దక్షిణ వియత్నాంలో సైనిక సమీకరణ

సైగాన్, జులై 16: సైన్యంలో చేరే వయస్సుగల స్త్రీ, పురుషుల నందరిని రిజర్వు దళాలలోనికి సమీకరిస్తున్నట్లు దక్షిణవియత్నాం ప్రభుత్వం నిన్న ప్రకటించింది దక్షిణ వియత్నాంలో అమెరికా సైనికుల సంఖ్య కూడా నిన్నటితో 75 వేలకు పెరిగింది

దక్షిణ వియత్నాం యుద్ధవ్యవహారాల మంత్రి బ్రిగేడియర్ గుయెన్ హూకో ఒక ప్రకటన చేస్తూ 18 నుంచి 48 సంవత్సరాలలోపు వయస్సుగల పురుషులకు 20 నుంచి 25 సంవత్సరాలలోపు వయస్సుగల స్త్రీలకు ప్రభుత్వ ఉత్తరువు వర్తిస్తుందని చెప్పారు

రిజర్వు సైనికదళం సభ్యులకు గ్రామీణ ప్రాంతాలలో ఆయుధాలను యిస్తారని నగరాలలో పౌరరక్షణదళాలుగా వారు వ్యవహరిస్తారని ఆయన తెలిపారు

మరి 1800 మంది అమెరికన్ సైనికులు నిన్ననే దక్షిణ వియత్నాంలో ప్రవేశించారు

అమెరికన్ జెట్‌విమానాలు చైనా సరిహద్దుకు 80 మైళ్ళదూరంలోవున్న సోనాలాపై మూడవరోజుగా నిన్న కూడా బాంబు దాడి అక్కడి సైనిక బారకాసులను విధ్వంసం చేశాయి

హనోయ్ దౌత్యప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ జులై 16 వియత్నాం సమస్య శాంతియుతంగా పరిష్కరించడానికి తమ ప్రభుత్వం సూచించిన చతుర్మాత్ర పథకం ఒక్కటే మార్గమని భారత్‌లోని ఉత్తర వియత్నాం కాన్సుల్—జనరల్ శ్రీ గుయెన్‌హోవా నిన్న పునరుద్ఘాటించారు

తమ సర్వసత్తాక ప్రతిపత్తి స్వాతంత్ర్యం సమైక్యాల ప్రాతిపదికపైనే హనోయ్ ప్రభుత్వం వియత్నాం సమస్యపై సంభాషణలు జరపగలదని ఆయన అన్నారు

బ్రిటిష్ మంత్రి శ్రీ హెరాల్డ్ జేమ్స్ సాంత అభ్యర్థనపైనే హనోయ్‌ను సందర్శించారని అన్ని రాజకీయపక్షాలతోకూడిన వియత్నామీల సమైక్య సంఘటన ఆయనకు స్వాగతం యిచ్చినదని శ్రీ హోవా చెప్పారు

శ్రీ జేమ్స్ ఉత్తర వియత్నాం అధ్యక్షుడు ప్రధానమంత్రులను కలుసుకోవడానికి ఎందుకు ఆహ్వానమీయలేదని అడుగగా కామన్వెల్త్ వ్యవహారాలు కృషితో శ్రీ జేమ్స్ యాత్రను వాయిదా వేసుకోవడానికి బ్రిటిష్ ప్రధాని ప్రయత్నించారని ఆయన అన్నారు

ఉత్తర వియత్నాంకు చైనా సహాయం

పెకింగ్ జులై 16 వియత్నాంలో జరుగుతున్న పోరాటంలో చైనా తమదేశ ప్రజలకు అత్యంత ప్రయోజనకరమైన పనియాన్ని అందజేసినదని ఉత్తర వియత్నాం జాతీయ శాసనసభ ఉపాధ్యక్షుడు శ్రీ హోవాంగ్ వాన్‌హోవాన్ నిన్న ఇక్కడ ప్రకటించారు

వియత్నాం పోరాటంలో పాల్గొనడానికి పెక్కుమంది చైనా సైనికులు, యువకులు ముందుకు వస్తున్నారని ఆయన చెప్పారు

శ్రీ మెక్‌నమారా సైగాన్ రాక

సైగాన్ జులై 16 అమెరికా రక్షణ మంత్రి శ్రీ రాబర్ట్ మెక్‌నమారా సైగాన్‌లో అమెరికా రాయబారిగా నియమితులైన శ్రీ హెన్రీ కాబట్‌లాడ్జి వాషింగ్టన్‌నుంచి ఇక్కడకు వచ్చారు వారు అయిదురోజులపాటు ఇక్కడ వుంటారు

విమానాశ్రయంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేశారు విమానాశ్రయంచుట్టూ సాయుధ సైనికులను కాపలా వుంచారు దక్షిణ వియత్నాం యుద్ధవ్యవహారాలమంత్రి బ్రిగేడియర్ జనరల్ గుయెన్‌హూకో ఇతర సైనికాధికారులు శ్రీ మెక్‌నమారా బృందానికి స్వాగతం చెప్పారు

శ్రీ కాబట్‌లాడ్జి ప్రస్తుతం ఇక్కడ అమెరికా రాయబారిగావున్న జనరల్ మాక్స్‌వెల్ టేలర్‌తో వియత్నాంలోని రాజకీయ పరిస్థితిని గురించి చర్చజరుపుతారు దక్షిణ వియత్నాం కొత్తప్రధాని ఎయిర్‌మార్షల్ గుయెన్ కావోకీతో కూడా ఆయన మంతనాలు జరుపుతారు

జిల్లా కలెక్టర్లకు నెలకు రు. 200 లు ప్రత్యేక వేతనం

(1 వ పేజీ తరువాయి)

యిచ్చిన స్టే ఆర్డర్‌లవల్ల నిలిచివున్న వాలుగుకోట్ల రూపాయలు విధిగా మనూలు చేయవలసి వుంది

పన్ను నేను విమర్శించకోడంకాదుగాని మన రాష్ట్ర ఆర్థిక స్థితి తృప్తికరంగా లేదు మూడవ ప్రణాళిక ఆఖరు సంవత్సరం 104 కోట్ల రూపాయలు అభివృద్ధి కార్యాలకు వెచ్చించవలసి వున్నది దానికి తగినట్లు ఉత్పత్తి మెరుగు చేసుకోవాలి ప్రణాళికా సంఘంవారి వద్దకు వెళ్లి సహాయం అడిగినంత మాత్రాన ప్రయోజనం లేదు అది జరగవలసిన పద్ధతిలో జరగనే జరుగుతుంది వారిని వెళ్లి అడగటానికి ముందు మన ఆదాయం, ఒకాయిల మనూళ్ల వృద్ధి చేసుకోవాలి బుణాల బకాయిలు అరువుల కోట్లు ఎక్సైజు బకాయిలు మూడు కోట్లు వున్నవి ఈ రెండింటి వసూళ్ల గూర్చి ఇందుకు సంబంధించిన రెవిన్యూ బోర్డు సభ్యుల కృషి అంత విశ్వాసాన్ని కలిగించటంలేదు ఈ విషయంలో కలెక్టర్లు గట్టి కృషి చేయవలసి వున్నది ఈ సందర్భంలో శాసనాధికారులు బోర్డు మెంబర్లు జిల్లా అధికారులతో సమన్వితమైన సంబంధాలు ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూ వుండాలి ఇప్పు బకాయిల వసూళ్లకు ప్రత్యేక కృషి చేయాలి

'చిన్న మొత్తాల పొదుపు చాల ప్రధానమైన కార్యక్రమము దీని విషయమై పీరు శ్రద్ధ వహించాలి అని గాక ప్రభుత్వం ఎలాగో బుణాలు చేయవలసి వున్నది కొద్దిలోనే ఆ పని చేయవలసి వుంటుంది ఈ క్రమపద్ధతి లేకుండా ఈ కార్యక్రమాలు తృప్తికరంగా చేయాలి ఏమి చేయాలనే విషయంలో మీరు చక్కగా నిర్ణయించుకోగల సమర్థులు చిన్న మొత్తాల కార్యక్రమమే తీవ్రతరం చేసినట్లయితే మనకు మంచి లాభం వుండగలదు లోటుబడ్జెట్ ద్రవ్యోల్బణ సమస్యల సందర్భమున ఈ ఉద్యమం ఫలిస్తే మంచి ప్రయోజనం వుండగలదు

ఈ విషయంలో గుంటూరుజిల్లా బాగా పనిచేసింది ఆరువాత హైదరాబాద్ వాటిచ్చిన అంకెలు పరిగానే వున్నాయని అనుకుంటాను పన్నులద్వారా మన ఆర్థికస్థితి మెరుగుచేసుకోడం అనేది అంత సులభమైనదికాదు మనకివున్న పరిస్థితులు తెలుసు పీలైనంత మనకు మెరుగుచేసుకోవచ్చును ఆర్థిక పరిస్థితి మెరుగుచేసే విషయమై మీరు సదా దృష్టిలో వుంచుకోవాలి

పంచాయతీరాజ్ విషయమై 18 వ తేదీన ఇక్కడ సమావేశం జరగనున్నది ఆ సమావేశంలో అన్నీ చర్చించి ప్రస్తుత చట్టాన్ని సవరించాలని చేసే మార్పులగాని నిబంధనలు మార్చాలని యత్నించే పలహాలనుగాని మేము పరిశీలిస్తాము

రాజకీయ బాధితులకు భూముల కేటాయింపు సమస్య వున్నది 1946 నుంచి ఈ కేటాయింపులు జరుగుతున్నా అది ఇంకా పరిష్కారం కాకపోవడం వారు బాధ కలిగిస్తోంది ఈ విషయమై శీఘ్రముగా ఈ సమస్యను పరిష్కరించి భూములు కేటాయించవలసిందని కోరుతున్నాను

కలెక్టర్లు డిప్యూటీ కలెక్టర్లు సమాజ సేవా కేంద్రాలలో ప్రజల కష్టసుఖాలు తెలుసుకోవాలికి ప్రయత్నించవలసి వుంటుందని తెలిపివున్నాను మంత్రులు ఎలాగూ ప్రయత్నిస్తూ వున్నారు కలెక్టర్లుగూడా అడపాదడపా వెడుతూనేవుండాలి మేము ప్రజలదగ్గరకు వెళ్లిన, వారు చెప్పిన కష్టసుఖాలు కలెక్టర్లకే చెప్పవలసి వుంటుంది మీరు అక్కడ ప్రయత్నించి పరిష్కారం చేయవలసి వుంటుంది

టిబెట్‌లో తిరుగుబాటు

బ్యాంకాక్ జులై 16 టిబెట్‌లోని అనేక ప్రాంతాలలో ప్రజలు సాయుధ తిరుగుబాటుకు పాల్పడ్డారనే విషయాన్ని చైనా తొలిసారిగా అధికారికంగా ప్రకటించింది

టిబెట్‌లో సాయుధ తిరుగుబాటును అణచివేసే నైపుణ్యతి పరిపాలనను కాపాడటంలో టిబెట్‌లోని సైనిక దళాలు విశేషంగా కృషిచేశాయని లాసాలోని రేడియోలో చైనా ప్రసారం చేసిన విషయాన్ని భారత ప్రభుత్వం ఎత్తిచూపి జాతిచేసే బలిచెబ్‌లో పేర్కొన్నారు

అజమాయిషీ చేయాలని వ్యవసాయోత్పత్తి పెంచడానికి దోహదం చేయాలని కోరుతున్నాను పరిపాలన వ్యాయంగా ఎలాంటి విధ్వంసానికి ఎవరి జోక్యాన్ని సహించకుండా మీ విధులు నిర్వర్తించాలి ఎర్పడించాలి విధులు ఒకళములు అని ప్రభుత్వంలో ఉపకార్యదర్శులకు 200 రూపాయలు ప్రత్యేకవేతనం ఇస్తున్నప్పుడు ఎక్కడ కూడా నెలకు 200 రూపాయలు ప్రత్యేక వేతనం యివ్వడం మంచిదని అంటున్నాను ఈ విషయమై ఉత్తర్వులు జారీఅయినవనుకుంటాను కలెక్టర్ ప్రభుత్వపాలన యంత్రానికి కీలకము మీ పరిపాలన సామాన్య ప్రజలకు అందుబాటులోవుండి వారి ఎడ సానుభూతియుతంగా వుండాలి ప్రజలకు సంబంధించిన వ్యవహారాలలో వ్యాయంగా ఎర్పడించాలి ఈ విషయంలో ముఖ్యమంత్రి అయినా మంత్రి అయినాసరే నిర్మొహమాటంగా వ్యవహరించవలసి వుంటుంది మీరు ప్రజలకు అట్టి విశ్వాసాన్ని కలిగిస్తేనేగాని మేము వారికి తలపెట్టిన మేలును చేయలేము మీ ఎదుట వున్న సమస్యలను అర్థంచేసి కూలంకషంగా పరిశీలించి తగువిధ యాలు కనుగొనడానికి మీ దృష్టినంతా లగ్నంచేస్తారని ఆశిస్తున్నాను

(దీర్ఘహర్షధ్వానాలు)

జలుబులు మరియు ఫ్లూ నుంచి రూఢియైన నివారణ పొందండి

అనాసిన్ చాలా గుణకారి ఎందుకనగా అది మందుల కూడిక—అచ్చంగా వైద్యుని ఔషధ యోగంవంటిది—శీఘ్రంగా సంపూర్ణ నివారణ గలిగిస్తుంది

- అనాసిన్‌లో వేగంగా నొప్పిని పోగొట్టే అనామక పదార్థముల కూడిక గలదు
- అనాసిన్ జలుబులు మరియు ఇన్‌ఫ్లూయంజా వల్ల కలిగే జ్వరమును తగ్గించును
- అనాసిన్ తలనొప్పిని కలిగించే సామాన్యకారణమైన నరముల బిగువును సడలించును
- అనాసిన్ తరుచుగా నొప్పిని అనుసరించే అలసటను నీరసమును తొలగించును

Regd U GEOFFREY MANNERS & CO LTD, 2 బిళ్లలు 13 నయా పై మాత్రమే

అనాసిన్
చాలా మంచిది ఎందుకనగా అది 4 విధాల చర్యజరుపును

రేడియో కొనేముందు నిపుణుని సలహా అవసరం
ఏ ఫిలిప్స్ డీలరు సలహానైనా తీసుకోండి

మీరు రోజూ రేడియో కొనుక్కోదగదా అందుకనే ముందుగా ఓ ఫిలిప్స్ డీలర్ను కల్సుకోండి మాట్లాడి వారి సలహా తీసుకోండి రేడియో మంచిచెడ్డలు అన్నీ అతడికి తెల్సు తెలిసివుండాలి—అదే అతని వృత్తికదా

అంతేకాదు ఫిలిప్స్ ఫ్యాక్టరీలో అతడు ప్రత్యేక శిక్షణ పొందాడు రకరకాల ఫిలిప్స్ రేడియోలను చూపడానికి మీ ఫిలిప్స్ డీలరు ఎంతైనా గర్విస్తాడు చూడముచ్చటైన వాటి ఆధునిక లోపైన్ డిజైన్లు మిమ్మల్ని పట్టే ఆకర్షిస్తాయి విగవిగలాడే వాటి ఫినిష్ మరువలేరు

కంటికింపుగా వున్నదనిమాత్రం ఎంచుకోకండి ఫిలిప్స్ రేడియో పెట్టి దాని గ్రాహ్యతను మీ ఫిలిప్స్ డీలరును వినిపించమనండి వీనులవిందుగా సున్నంగా మధురంగా వినిపిస్తుంది

ప్రత్యేక పద్ధతిని తయారుచేసి నాణ్యతలో ఏలాంటి తేడా లేకుండా ఫిలిప్స్‌వాడు చేసే ఎన్నో పరీక్షల మూలాన ఫిలిప్స్ రేడియోలు ఏనిక్కూ లేకుండా చాలాకాలం పనిచేస్తాయని అతడ్నే చెప్పనీయండి

ఫిలిప్స్ రేడియో డీలర్ను సులభంగా కల్సుకోవడం ఎమంటే ఫిలిప్స్ వారికి దేశమంతటా ఎక్కడికక్కడ డీలర్లున్నారు మీకు దగ్గర్లోనే ఫిలిప్స్ డీలరున్నాడు అందువల్ల ఫిలిప్స్ రేడియోను మీరెక్కడకొన్నాసరే ఎక్కడంటే అక్కడ సర్వీసింగు పీలౌతుంది

చూడండి—వివరంగా తెల్సుకోండి—అప్పుడే కొనండి



ప్రతి ఫిలిప్స్ అనుమతిపొందిన డీలరు పొషకూ ఈ గుర్తు ది ఫిలిప్స్‌కు అనుమతిపొందిన డీలర్లు దేశమ తటా వున్నారు హామీ కలిగిపొందిన అవసరైన ఎలక్ట్రిక్ విడిభాగాలతో ఆధునిక పరికరాలు పనిముట్లతో సమర్థంగా నేర్పుతో జాగ్రత్తగా సేవ చేయడానికి సిద్ధంగా వున్నారు

PHILIPS service

PHILIPS ఫిలిప్స్ రేడియో
అతలాది ప్రజలు ప్రయత్నించి పరీక్షించి విశ్వసించినది

TWTPHR 249

భారత ఆర్థికాభివృద్ధి

ప్రపంచబ్యాంకు బృందం పరిశీలన ముగింపు

చర్చలపట్ల ప్రణాళికా సంఘంలో సంతృప్తి

న్యూఢిల్లీ జులై 16 భారత ఆర్థికాభివృద్ధి పథనలో పురోగతిని ఎనిమిదించి, నాలుగవ ప్రణాళికకు సహాయం అందించే నిమిత్తం గత నెల 18 వ తేదీన ప్రపంచ బ్యాంకు బృందం ప్రధాని శ్రీ శాస్త్రితో నిన్న గంటసేపు చర్చించడంతో తమ కార్యక్రమం ముగించింది బ్యాంకు ప్రతినిధి వర్గం చర్చలు ప్రణాళికా సంఘంనో సంతృప్తి కలిగించినట్లు తెలిసింది

ప్రధానమంత్రి ఆ తరంగిక కార్యదర్శి యల్ కె ఝా పాడా ఈ చర్చలకు హాజరైనారు

ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు జార్జి వుడ్స్ వ్యక్తిగత ప్రతినిధి ఆ డ్రీ డిల టే బెర్నార్డ్ బెల్ ఈ బృందంలో సభ్యులు వారు శ్రీ వుడ్స్‌కు తమ నివేదిక సమర్పిస్తారు

ప్రపంచబ్యాంకు బృందంతో జరిగిన చర్చలసరళి ప్రణాళికా సంఘాన్ని సంతృప్తి కలిగించినట్లు అభిజ్ఞవర్గాలవారు తెలుపుతున్నారు

నాలుగవ ప్రణాళికలో వ్యవసాయానికి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధానమంత్రి వ్యక్తపరిచిన అభిప్రాయం ప్రపంచబ్యాంకు బృందానికి బాగా నచ్చినట్లు ఆ వర్గాలవారు పేర్కొన్నారు

ఈ బృందం సభ్యులు ఎన్ను కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి టి కృష్ణమాచారిని కూడా కలుసుకున్నారు

ప్రపంచబ్యాంకు బృందం సభ్యులు జూలై 8 న ఢిల్లీకి రావడానికి పూర్వం లండన్‌లోనే రత ప్రధాని శ్రీ శాస్త్రిని శ్రీ ఝాను కలుసుకున్నారు

కేంద్ర ఆర్థికమంత్రితోను ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ అశోకమెహతాను వివిధ మంత్రిత్వశాఖల కార్యదర్శులు వృత్తాధికారులతోను ప్రపంచ బ్యాంకు బృందం చర్చించింది

చర్చల నిర్వహణలో భారత ప్రభుత్వం అధికారుల సహకారాన్ని పరస్పర గౌరవం ఆదరాభిమానాలను ప్రపంచబ్యాంకు బృందం ప్రశంసించింది వారు అయి ఎశంసాభావాన్ని ప్రధానమంత్రితో జరిపిన సంభాషణలో వ్యక్తపరిచారు

భారత ఆర్థిక వ్యవస్థను త్వరితగతిన అభివృద్ధి చేయడమనేదే ప్రపంచబ్యాంకు అధ్యక్షునికి భారతప్రభుత్వానికి ఆశయమని వారు ప్రధానమంత్రికి వివరించారు

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd by S Radha Krishna at the Andhra Pat ika Press, Gandhi Nagar, Vijayawada 3
Editor S Sambhu Prasad Phone Vijayawada 2667 & 2660